Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com సోమవారం 14 ఏప్రిల్ 2025 సంపుటి :2 సంచిక: 200 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-

## రాత్రివేళ మెరిసిపోతూ కనిపించిన భారత్...

### ఫొటోలు విడుదల చేసిన ఐఎస్ఎస్



అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి రాత్రి వేళ తీసిన కొన్ని అద్భుతమైన చిత్రాలు సోషల్ మీడియాలో అందరినీ ఆకట్టుకుంటున్నాయి. . వీటిలో, నక్షత్రాలతో నిండిన ఆకాశం కింద కాంతివంతంగా వెలిగిపోతున్న భారతదేశం ఫొటో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఫొటోలకు సోషల్ మీడియాలో విశేషమైన స్పందన లభిస్తోంది.ఐఎస్ఎస్ విడుదల చేసిన ఈ చిత్రాలలో మధ్య పశ్చిమ అమెరికాలోని మేఘావృతమైన ప్రాంతం, ఆగ్నేయాసియా తీర, లోతట్టు ప్రాంతాలు, ఆకుపచ్చని కాంతులతో ఆవరించి ఉన్న కెనడాను కూడా చూడొచ్చు. భూమి వక్రత కారణంగా, ఈ ఫొటోల్లో ఆకాశం వంపు తిరిగినట్టుగా మరింత అందంగా కనిపిస్తోంది.'నక్షత్రాలు, నగర కాంతులు, మరియు భూమి యొక్క వాతావరణ కాంతిని ఒకేసారి చూడగలిగినప్పుడు' అనే శీర్షికతో ఈ చిత్రాలను ఐఎస్ఎస్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది. ఈ చిత్రాలు కాసేపట్లోనే వైరల్ అయ్యాయి.ఐఎస్ఎస్ భూమి నుంచి 370-460 కిలోమీటర్ల ఎత్తులో తిరుగుతూ నిరంతరం ఇలాంటి చిత్రాలను పంచుకుంటుంది. ఇదివరకూ మహా కుంభమేళా చిత్రాన్ని కూడా ఐఎస్ఎస్ నుంచి నాసా వ్యోమగామి డొనాల్డ్ పెట్టిట్ పంచుకున్నారు.

## ఉక్రెయిన్‌పై క్షిపణి దాడి చేసిన రష్యా..

### 20 మందికి పైగా సాధారణ పౌరులు మృతి



రష్యా మరోసారి రెచ్చిపోయింది. పండుగ వేళ సాధారణ ప్రజలే లక్ష్యంగా ఉక్రెయిన్‌పై క్షిపణులతో దాడి చేసింది. సుమీ నగరంపై జరిపిన ఈ దాడిలో 20 మందికి పైగా మృతిచెందారు. 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. మట్టల ఆదివారం సందర్భంగా స్థానికులంతా ఒక్కచోట చేరిన సమయంలో రెండు క్షిపణులతో రష్యా దాడి చేసింది.%సుమీ నగరంపై రష్యా చేసిన క్షిపణుల దాడిని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా ఖండించారు. సాధారణ పౌరులే లక్ష్యంగా ఈ దాడి జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో పదుల సంఖ్యలో పౌరులు మరణించారని పేర్కొన్నారు. నివాస భవనాలు, విద్యాసంస్థలు, కార్లు వంటివి ధ్వంసమయ్యాయని చెప్పారు. ఈ ఘటనపై ప్రపంచ దేశాలు స్పందించాలని కోరారు. రష్యాపై ఒత్తిడి లేకుండా శాంతి స్థాపన చేయడం అసాధ్యమని అభిప్రాయపడ్డారు.

### కేటీఆర్ పై మంత్రి పొన్నం

## సంచలన వ్యాఖ్యలు

దమ్ము, ధైర్యం లేవా అంటూ ప్రశ్నించిన పొన్నం

ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెప్పాలని డిమాండ్

కంచ గచ్చిబౌలి భూములపై కేటీఆర్

ఆరోపణలు అర్థరహితమని వ్యాఖ్య



కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపణలు అర్థరహితమని కొట్టిపారేశారు. కేటీఆర్ మాట్లాడేది ఆయనకే అర్థం కావడం లేదని అన్నారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి బీజేపీ ఎంపీ వెనకుండి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాడన్న కేటీఆర్ ఆరోపణలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆ ఎంపీ పేరు చెప్పే దమ్ము, ధైర్యం లేదా అని కేటీఆర్ ను ప్రశ్నించారు. బీజేపీ నేతలు అవివేకంతో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం విమర్శించారు. సీఎం మార్పుపై ప్రకటనలు చేస్తూ వారి అవివేకాన్ని బయటపెట్టుకుంటున్నారని అన్నారు. ఒకవేళ సీఎంను మార్చాలని అధిష్టానం నిర్ణయం తీసుకుంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఎప్పుడో ప్రకటన చేసేవారని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

# సందర్భంగా





ముఖ్యఅతిథిగా కాసాని వీరేష్ ముదిరాజ్

సిద్దిపేట్ (తెలంగాణ వీణ ప్రతినిధి) ఏప్రిల్ 13

మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట్ డిస్టిక్ కబడ్డీ ఛాంపియన్షిప్ ట్రోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగాఫీ 2025 (3 రోజులు) గజ్వేల్, ఆర్ ఆర్ కాలనీ, ఎర్రవెల్లి గ్రామం లొ అంబేద్కర్ యువజన సంఘం మరియు సిద్దిపేట్ డిస్టిక్ కబడ్డీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ రోజు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ రెండవ రోజు పోటీలను ప్రారంభించి క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.....

## ఎస్సీ వర్గీకరణ చట్టం అమలుకు

# అంతా సిద్ధం..

### రేపే జీవో రిలీజ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 13: తెలంగాణ వీణ

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14వ తేదీ నుంచి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం ప్రకటించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ సబ్ కమిటీ తుది సమావేశం జరిగింది. అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. చట్టం విధివిధానాలను వివరించే జీవోను రేపు జారీ చేస్తామని తెలిపారు. %సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు దామోదర్ రాజ నరసింహ, సీతక్క, పొన్నం ప్రభాకర్, వన్-మ్యాన్ కమిషన్‌కు నాయకత్వం వహించిన రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్, సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, లా సెక్రటరీ తిరుపతి ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## రేవంత్ లాంటి మోసగాడిని నమ్మినందుకు తెలంగాణ ఆగమైంది - కేటీఆర్



మేడ్చల్ మల్కాజ్‌గిరి : తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి లాంటి మోసపూరిత నేతను నమ్మిన ఫలితంగా తీవ్రంగా మోసపోయారని, రాష్ట్రానికి చివరికి చేతిలో మిగిలింది చిప్పే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మల్కాజిగిరిలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ దూకుడు..

## సోనియా, రాహుల్ ఆస్తుల జప్తు

### ఢిల్లీ, ముంబై, లక్నో ఆస్తులపై నోటీసులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:తెలంగాణ వీణ



నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ కేసులో కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి సంబంధించిన ఆస్తుల జప్తు ప్రక్రియను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) శనివారం ప్రారంభించింది. సోనియా , రాహుల్ గాంధీ యజమానులుగా ఉన్న యంగ్ ఇండి యన్ లిమిటెడ్(వైఐఎల్) అధీనంలోని అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్(ఏజేఎల్)కు చెందిన ఢిల్లీ, ముంబై, లక్నోలోని ఆస్తుల్లో ఉంటున్న కంపెనీలు, వ్యక్తులకు ఏప్రిల్ 11న ఈడీ నోటీసులు జారీ చేసింది.

Title Code : 12280
Email : telanganaveenaofficial@gmail.com
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## హస్తం-బీజేపీ.. పటేల్ పంచాయితీ

స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను సొంతం చేసుకోవడానికి బీజేపీ ఆరాటపడుతున్నది. ఆ దేశభక్తునికి మతం మకిలి అంటించే ప్రయత్నం చేస్తున్నది. ఇంతకాలం తనకేమీ పట్టనట్టు వ్యవహరించిన కాంగ్రెస్.. పటేల్ తమవాడేనని కొత్త రాగం ఎత్తుకుంది. పటేల్ స్ఫూర్తితో మతతత్వంపై పోరాటం చేస్తామని ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన పార్టీ వర్కింగ్ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో కాంగ్రెస్ ప్రకటించింది. దేశం కోసం సర్వస్వం త్యాగం చేసి పోరాడిన వీరులను, వారి విజయాలను స్ఫూర్తిదాయక చరిత్ర నుంచి అపహరించి తమ ఖాతాల్లో వేసుకోవడానికి పథకం ప్రకారం ఈ రెండు ప్రధాన జాతీయ పార్టీలు పోటీ పడుతున్నాయి.

అందరివాడైన గాంధీజీని తమవాడేనని చెప్పుకొంటూ చెలామణి అవుతున్న కాంగ్రెస్ దారిలో స్వాతంత్ర్య ఉద్యమంలో ఏ పాత్రలేని బీజేపీ అమరులైన స్వాతంత్ర్య ఉద్యమకారులను ఒక్కొక్కరిని తన వైపు లాక్కుంటున్నది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చే వరకు పోరాడిన వీరులంతా ఈనాటి కాంగ్రెస్, బీజేపీలకు ఏ మాత్రం సంబంధం లేని వాళ్లు. ఎందుకంటే స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ యథాతథంగా లేదు. ఎన్ని ముక్కలైందో ఆ పార్టీ వారికే తెలియదు. ఇవాళ కనిపిస్తున్న కాంగ్రెస్ అందులో ఓ ముక్క. ఇక బీజేపీ 1951లో భారతీయ జన్ సంఘ్ (దీపం గుర్తు)గా ప్రారంభమై, 1977లో జనతా పార్టీలో విలీనమై, తిరిగి 1980లో భారతీయ జనతా పార్టీగా అవతరించింది. స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి, పటేల్ గతించిన 1950 నాటికి ఆ పార్టీ పుట్టనే లేదు. స్వాతంత్ర్యానికి ముందు కాంగ్రెస్ ఒక పార్టీ కాదు. ఒక విశాల ఐక్య వేదిక. కాంగ్రెస్ అంటేనే సభ లేదా సమావేశమని అర్థం. అందులో అందరూ ఉన్నారు. అందుకే స్వాతంత్ర్యం రాగానే కాంగ్రెస్‌ను రద్దు చేయమని గాంధీజీ అన్నారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం రావడంతోనే కాంగ్రెస్ చిరస్మరణీయ పాత్ర ముగిసింది. 1952 తొలి లోక్‌సభ సాధారణ ఎన్నికల నాటికి కాంగ్రెస్ అధికారం కోసం రంగంలోకి దిగిన ఫక్తు రాజకీయ పార్టీగా అవతరించింది.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండూ తమ పూర్వీకులను మరచిపోయి చాలా కాలమైంది. మాజీ ప్రధాని వాజపేయి, ఉక్కు మనిషిగా పేరు తెచ్చుకున్న లాల్ కృష్ణ అద్వాని అతిరథ మహారథులే అయినా, బీజేపీని తొలిసారిగా కేంద్రంలో అధికారంలోకి తెచ్చినవారే అయినా ప్రస్తుత కమలం నేతలు వారిని పట్టించుకోవడం మానేశారు. మోదీ-షా పూజల్లో పునీతులు అవుతున్నారు.

ఇక కాంగ్రెస్ పార్టీకి చెందిన స్వాతంత్ర్యోద్యమ నేతలు, త్యాగధనులు ప్రజా నాయకులు ఎందరో ఉన్నా కేవలం ఇందిరమ్మ, రాజీవ్ నామస్మరణలోనే ఆ పార్టీకి చెందిన నేటి నేతలు తరిస్తున్నారు. చివరికి నెహ్రూను కూడా మర్చిపోయారు. బీజేపీ అంటే మోదీ- షా, కాంగ్రెస్ అంటే ఇందిరమ్మ, రాజీవ్.. ఇదీ నేటి జాతీయ రాజకీయ ముఖచిత్రం. ఈ రెండు పార్టీలకు పటేల్ ఉన్నట్టుండి ఆరాధ్యుడు అయిపోయారు. హిందూత్వ లౌకిక రాజకీయాలతో దేశం సైద్ధాంతికంగా నిలువునా చీలిపోతున్న ఈ సందర్భంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పటేల్ భుజంపై తుపాకీ పెట్టి కాల్చాలని చూస్తున్నాయి. పటేల్‌ను ఎవరైనా అభిమానించవచ్చు. ఆరాధించవచ్చు. కానీ, ఒక మతానికి ప్రతినిధిగా, పరిరక్షకునిగా వక్రీకరించి చూపడం పటేల్‌ను అవమానించడమే. దురదృష్టం ఏమిటంటే.. బీజేపీ ప్రత్యక్షంగా, కాంగ్రెస్ పరోక్షంగా అదే పని చేస్తున్నాయి. వాస్తవానికి పటేల్ తన విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తించారు. జునాగఢ్, హైదరాబాద్ పాలకులు ఒకవేళ హిందువులై ఉండి, విలీనానికి వ్యతిరేకించినా పటేల్ అదే పని చేసేవారు. గాంధీజీ హత్యానంతరం బీజేపీ మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్‌నూ కేంద్ర హోం మంత్రిగా పటేల్ నిషేధించారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 559 సంస్థానాలు నయానో, భయానో దేశంలో విలీనమయ్యాయి. కశ్మీర్ సమస్య జటిలం కాగా జునాగఢ్, హైదరాబాద్ సంస్థానాలు విలీనం కాకుండా మొరాయించాయి. అప్పుడు ఉప ప్రధానిగా, హోం మంత్రిగా ఉన్న పటేల్ వరుసగా ఒక్కొక్క సంస్థానాన్ని దండోపాయంతో దారికి తెచ్చుకుని 1948 నాటికి దేశంలో విలీనం చేశారు.మరీ కొరకరాని కొయ్యగా మారిన నిజాంను లొంగదీసుకోవడానికి హైదరాబాద్ నాలుగు వైపుల నుంచి భారత సైన్యాలు దాడి చేశాయి. అది సైనిక చర్య. కానీ, పోలీస్ చర్యగా పేరు పడింది. నాటి ప్రధాని నెహ్రూకు గాని, రక్షణ మంత్రి బల్దేవ్‌సింగ్‌కు గాని ఈ విజయంలో వాటా దక్కలేదు. ప్రధాని అధ్యక్షతన క్యాబినెట్ ఆమోదం, సైన్యాలకు రక్షణ మంత్రి ఆదేశం లేకుండా సైనికచర్య సాధ్యమయ్యేదేనా?1975-77 ఎమర్జెన్సీ కాలంలో అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న దేవకాంత బారువ 'ఇండియా ఈజ్ ఇందిర, ఇందిర ఈజ్ ఇండియా' అని ఏ ముహూర్తంలో అన్నారో కానీ, తదాదిగా ఇందిరమ్మ, రాజీవ్.. నేడు సోనియమ్మ, రాహుల్. కాంగ్రెస్ అంటే ఇంతే. ఇదే అదనుగా బీజేపీ చాణక్యం ప్రదర్శించి పటేల్‌ను తన వైపు లాగేసుకుంది. కాంగ్రెస్ నేతలకు పటేల్ అవసరం చేతులు కాలాక తెలియవచ్చింది. తమపై బీజేపీ చల్లుతున్న బురద నుంచి తప్పించుకోవడానికి పటేల్ వెనుక దాక్కోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నది.అహ్మదాబాద్ ప్రకటన అంతరార్థం అదే. పటేల్‌ను ఎవరైనా అభిమానించవచ్చు. ఆరాధించవచ్చు. కానీ, ఒక మతానికి ప్రతినిధిగా, పరిరక్షకునిగా వక్రీకరించి చూపడం పటేల్‌ను అవమానించడమే. దురదృష్టం ఏమిటంటే.. బీజేపీ ప్రత్యక్షంగా, కాంగ్రెస్ పరోక్షంగా అదే పని చేస్తున్నాయి. వాస్తవానికి పటేల్ తన విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తించారు. జునాగఢ్, హైదరాబాద్ పాలకులు ఒకవేళ హిందువులై ఉండి, విలీనానికి వ్యతిరేకించినా పటేల్ అదే పని చేసేవారు. గాంధీజీ హత్యానంతరం బీజేపీ మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్‌నూ కేంద్ర హోం మంత్రిగా పటేల్ నిషేధించారు. అదే నిజాంను గవర్నర్ స్థాయిలో హైదరాబాద్ రాష్ట్రానికి రాజ్ ప్రముఖ్‌గా నియమించారు.

# అంబేద్కర్ ఆశయ విరోధి ఆరెస్సెస్





**తెలంగాణ వీణ ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో యం రమేష్ ఏప్రిల్ 13**

అంబేద్కర్ పుట్టిన గడ్డ మధ్యప్రదేశ్ రాష్ట్రం మౌ పట్టణానికి ప్రధాని మోదీ వెళ్లి అంబేద్కర్ సమాధి వద్ద మోకాళ్లపై మొకరిల్లి ఓ అంబేద్కర్ దేవుడా మీరు లేకుంటే నేను దేశ ప్రదానిని అయ్యేవాడిని కాదని అన్నారు.గత పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత భారత రాజ్యాంగాన్ని గుండెకు హత్తుకొని మేము రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేశాయి. కానీ మేమే అసలైన రాజ్యాంగ రక్షకులమని సెలవిచ్చారు.రాజ్యాంగ రక్షకులు ఐతే దాని మౌలిక లక్ష్యాలైన ప్రజాస్వామ్యం లౌకికతత్వం,దేశ సమాఖ్య స్ఫూర్తి సామాజిక న్యాయం వంటి వాటి మూలాలను దెబ్బతీస్తున్నారు.

పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన ఆర్ఎస్ఎస్ గొంతు ద్వారా అంబేద్కర్ ను కించపరిచాడు. అంబేద్కర్ బ్రతికి ఉన్న కాలంలో నేను కూడా బ్రతికి ఉంటే ఆయనను తుపాకీతో కాల్చి చంపేవాడినని ఆర్ ఎస్ ఎస్ కార్యకర్త హమారా ప్రసాద్ అన్నారు.కర్ణాటక మంత్రి అనంత రావు హెగ్డే మాకు 400సీట్లు ఇస్తే భారత రాజ్యాంగాన్ని భాజప్త రద్దు చేస్తాం అన్నాడు నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ రాజ్యాంగాన్ని మారుస్తాం సెక్యులర్ సోషలిస్టు పదాలను తొలగిస్తాం అన్నాడు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత కాదు ఆయన ఒక్కడే రాయలేదని పలుమార్లు ఆయనను అవమానిస్తూ ఆరెస్సెస్ బీజేపీ నేతలు మాట్లాడారు.ఈ వ్యాఖ్యలన్ని వాళ్ళు వ్యక్తులుగా చేసినవి కావు వారి ఆర్ ఎస్ ఎస్ బీజేపీ మూల సిద్ధాంతం మనుస్మృతి గొంతు నుండి మాట్లాడినవే.

1925 సం. లో ఏర్పడిన ఆర్ఎస్ఎస్ అంబేద్కర్ పట్ల భారత రాజ్యాంగం పట్ల స్పష్టమైన వైఖరి కలిగి ఉన్నది.అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం ఇది ఒక అతుకులబొంత లాంటిది ఇది బ్రిటన్ అమెరికా ఇంగ్లాండ్ నుండి అరువు తెచ్చుకున్నది .వేల ఏండ్ల క్రిందటే మన హైందవ ధర్మము, దేశాన్ని నడిపించే చాతుర్వర్ణ మనుస్మృతి ధర్మమే మన ప్రాచీన భారత రాజ్యాంగం అని ప్రకటించింది.

అంబేద్కర్ కీర్తి ప్రతిష్టలు రోజురోజుకు పెరుగుతున్నాయి అమెరికా కొలంబియా విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం ఎదుట 300 అడుగుల స్థలంలో అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పారు. ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా అంతర్జాతీయ విజ్ఞాన దినోత్సవం గా ప్రకటించింది. రష్యా దేశ అధ్యక్షులు పుతిన్ తన చాంబర్ వెనక అంబేద్కర్ చిత్రపటం పెట్టుకున్నాడు

ప్రపంచమంతటా ఆయన ప్రతిష్ట పెరుగుతుంటే మన దేశంలో మాత్రం అంబేద్కర్ విగ్రహాలకు నిప్పు పెట్టే నీచులు,కాళ్లు చేతులు తీసేయ్యడం వంటి అవమానాలు జరుగుతున్నాయి అంబేద్కర్ మనదేశంలో అంటరాని కులంలో పుట్టడమే నేరమా?అన్నట్లుగా ఉంది.అగ్రకుల ఆధిపత్య శక్తులు గాంధీని జాతీపితగా గుర్తిస్తాయి అంబేద్కర్ ను మాత్రం జాతీయ నేతగా గుర్తించ నిరాకరిస్తాయి.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటే రాజ్యాంగం రాశాడు రిజర్వేషన్లు ఇచ్చాడు అనే పరిమిత అవగాహనతో ఆయనను చూస్తున్నారు కానీ,అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం,రాష్ట్రాలు మైనార్టీలు,కులనిర్మూలన వంటి గ్రంధాలు అధ్యయనం చేస్తే భారత భవిష్యత్ కోసం ఆయన కన్నా కలలు ఏమిటో విధితమవుతుంది .

ఓ వైపు సంఘ్ పరివార్ అంబేద్కర్ ను అవమానిస్తుంటే ఆయన లక్ష్యాలను తుంగలో తొక్కుతుంటే,మరోవైపు అంబేద్కర్ ఆశయాలు సాధిస్తాము అనే వాళ్ళు ఆయనను ఆరాధిస్తూ భక్తులుగా మారుతున్నారు ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ కు దండ వేసి దండాలు పెట్టి జై భీం అని గట్టిగా నినదించి ఆ తర్వాత ఆయనను విస్తరిస్తున్నారు .

అంబేద్కర్ ఆశయ వ్యతిరేకులు కూడా ఆ ఒక్కరోజు ఆయనను కొనియాడుతున్నారు.ఓవైపు మనువాద ఆధిపత్య శక్తులు అంబేద్కర్ ను అంటరాని వాడుగా చూస్తే మరోవైపు దళితుల్లోని మెజారిటీగా ఉన్న వాళ్ళు అంబేద్కర్ తమ కులం వాడిగా,ఇంకా దిగజార్చబడి ఉపకులం వాడిగా మార్చేస్తున్నారు అంబేద్కర్ ఈ దేశం కోసం కన్న కలలు, చేసిన పనులను పట్టించుకోవట్లేదు.. అంబేద్కర్ అందరి వాడిగా చూడటానికి అంగీకరించట్లేదు

అంబేద్కర్ అంటరాని కులంలో పుట్టిన కులం ఆధారంగా అవమానించ బడుతున్నాడు ఆయన జ్ఞాన సంపన్నుడు అయితేమి మహార్ కులం మనిషి కాబట్టి అవమానించబడుతున్నాడు. గాంధీజీ ని దేశమంతా గౌరవిస్తుంటే అంబేద్కర్ ను మాత్రం దళితులు మాత్రమే గౌరవించే దీనస్థితికి నెట్టబడ్డారు

ఆర్ ఎస్ ఎస్ డి ఎన్ ఏ తో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కుల మత విద్వేషాలు పతాక స్థాయికి చేరాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో లెక్కల ప్రకారం1994 నుండి 2018 మధ్యకాలంలో 24 ఏళ్లలోపు వయసు కలిగిన వారు 16,700 మంది దళిత యువకులు హత్యగావించబడ్డారు 37,596 మంది దళిత మహిళలు అత్యాచారాలకు గురయ్యారు. బిజెపి అధికారంలో వచ్చాక ఈ దాడులు రెట్టింపు స్థాయిలో పెరిగాయి 2015సం. లో 2326మంది, 2016లో 2541 మంది, 2017లో 27 14 మంది ,2018లో 2936 మంది దళిత మహిళలు అత్యాచారాలకు గురయ్యారు ఈ మొత్తం 24 ఏళ్ల కాలంలో ఎనిమిది 8,24,652 కేసులు నమోదయ్యాయి దీనిని బట్టి దళితులపై ఎంతటి హింస పెరిగిందో అర్థంచేసుకోవాలి. 2024 సంవత్సరంలోనే 50 893 సంఘటనలు జరిగాయి ఏడాదికి 1000 హత్యల చొప్పున జరుగుతున్నాయి

వీటిని అరికట్టడానికి ఉన్న ఎస్సి ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం నీరుగార్చబడుతుంది.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భూమి జాతీకరణ జరగాలని, పరిశ్రమలలో కార్మికులకు యాజమాన్య వాటా ఉండాలని,కార్మికులకు కనీస వేతన చట్టం 1948 లోనే రూపొందించారు. మహిళ స్త్రీపురుష సమానత్వం కోరుతూ హిందూ కోడ్ బిల్లు తెచ్చారు.ఆ బిల్లు పార్లమెంటులో ఆనాటి కాంగ్రెస్ అంగీకరించకపోతే కేంద్ర క్యాబినెట్ మంత్రి పదవికి రాజీనామా చేసి బయటకు వచ్చారు.కులం పునాదుల మీద ఒక జాతిని ఒక నీతిని నిర్మించలేం కులం పునాదులను కూకటి వేళ్లతో పెకిలించాలని ఆయన చెప్పాడు.కులం పునాదులు హిందూ మతంలో భూస్వామ్య వ్యవస్థలో ఉన్నాయని చెప్పారు.భారతదేశ ప్రజలకు బ్రాహ్మణిజం క్యాపిటలిజం శత్రువులుగా ఉంటాయని నాడే ఉపదేశించారు.ఆయన రాసిన భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 నుండి 19 వరకు కుల మత బాషా లింగ భేదం లేకుండా పౌరులందరికి సమాన హక్కులు ఉండాలని చెప్పాడు.ఆర్టికల్ 19 భావ ప్రకటన స్వేచ్ఛను, ఆర్టికల్ 21 తలెత్తుకొని ఆత్మగౌరవంతో బ్రతకాలని,ఆర్టికల్ 25 నుండి 28 వరకు వ్యక్తిగత మత స్వేచ్ఛను తెలియజేశాడు.మతాన్ని దేవుడిని రాజకీయాలలోకి పరిపాలన లోకి దేశ సమైక్యత ను దెబ్బతీస్తుందని నాడే ఆయన హెచ్చరించారు.కానీ నేటి ఆరెస్సెస్ బీజేపీ సరిగ్గా మతోన్మాద రాజకీయాలతో దేశభవిష్యత్ నాశనం చేస్తుంది.

అంబేద్కర్ ఆశయవిరోధిగా ఉన్న ఆర్ఎస్ఎస్ బీజేపీ బావ ప్రకటన స్వేచ్ఛను హత్య చేస్తుంది.దానికి సాక్ష్యమే నరేంద్ర దభోల్కర్.గోవింద్ ఫన్సారీ కల్బుర్గి గౌరీ లంకేష్ వంటి మేధావులను పొట్టన పెట్టుకోవడం,కార్మికుల కనీస వేతన చట్టాన్ని అమలు చేయకపోగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో 8 గంటల నుండి 12 గంటలకు పని భారాన్ని పెంచింది .మహిళా సమానత్వం కోసం అంబేద్కర్ కృషి చేస్తే, నేటి బిజెపి పాలన మహిళలపై క్రూరమైన హింసను పెంచి పోషిస్తుంది. అత్యాచారాలు హత్యలు గ్యాంగ్ రేపులు లైంగిక హింస 250 రేట్లు

పెరిగింది.మైనార్టీలను టార్గెట్ చేసుకొని ధౌర్జన్యాలు పెంచుతూ వారిలో అభద్రత ను సృష్టిస్తుంది అందులో భాగమే వక్ఫ్ బిల్లు ఆమోదించికింది.ఇది రాజ్యాంగ విరుద్ధ చర్య వ్యక్తిగత మత స్వేచ్ఛను వ్యవస్థలోకి వృద్ధి విద్వేషాలు దాడులు పెంచి పోషిస్తుంది.

77 ఏళ్ల స్వాతంత్రం తర్వాత కూడా కులవివక్ష అంటరానితనం కొనసాగడం దేశ మూఢత్వ చాందస భావాల పుణ్యమే.రాజస్థాన్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్న తిలక్ రామ్ రామ మందిరాన్ని దర్శించాడని అక్కడి బిజెపి నాయకుడు ఆ దేవాలయాన్ని గంగాజలంతో సంప్రోక్షణ చేశాడు.

అస్పృశ్యులు అంటరానివాడు రామ మందిరంలోకి రాకూడదని హెచ్చరించాడు.రాముడి గుడి మైల పడిందని చెప్పాడు. ఇటీవల ముగిసిన శ్రీరామనవమి ఉత్సవాలలో నిజామాబాద్ జిల్లాలో గౌడ కులం మహిళలను రాముని గుడిలోకి రానివ్వమని పూజారి హుకుం జారీ చేశాడు వస్తాము అని చెప్పి ఎదురు మాట్లాడితే ఊరు నుంచి బయటికి వెళ్లి పోవాల్సి వస్తదని హెచ్చరించాడు.ఖమ్మం జిల్లా గోపాలపురంలో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా తమ పేరీట పూజ చేయాలని వచ్చిన బాణోత్ భాస్కర్ దంపతులను బయటకి పంపించారు మీరు కులం తక్కువ వాళ్ళు మీకు జంధ్యం లేదు కాబట్టి మీకు పూజ చేయబోము అని చెప్పేసి వివక్ష పాటించి వెనక్కి పంపాడు.. హిందువులందరూ బంధువులే అని చెప్పేవారు ఇంతటి వివక్ష పాటించడం వల్ల ఎలా బంధువులు అవుతారు.

అంబేద్కర్ ఆశయాలు సాధించాలనుకునే అభ్యుదయ ప్రగతిశీల అంబేద్కర్ పూలే భావజాలం కలిగి ఉన్నవారు, కమ్యూనిస్టులు ఐక్యంగా నేటి సరళీకరణ విధానాల దుష్ఫలితాలపై,పొంచి ఉన్న మతోన్మాద విధానాలపై సమైక్యంగా సమర శంఖం పూరించాలి భారత రాజ్యాంగాన్ని ప్రభుత్వ రంగ సంస్థలను రిజర్వేషన్లను, కార్మిక చట్టాలను రక్షించుకోవడానికి ఐక్యం కావాలి.అంబేద్కర్ ఆశించిన కుల రహిత సమాజాన్ని నేటితరం సాధించడానికి సమరం చేపట్టాలి. అదే అంబేద్కర్ కార్పించే ఘన నివాళి.

ఏప్రిల్ 14డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పిల్లోడి లక్ష్మయ్య తెలంగాణ రాష్ట్ర మాదిగ మేధావుల ఫోరం సలహాదారుడు 888 533 99 93

## కనక పరివార్ ఇంటి దేవత,మోతిగూడ కన్నెపల్లి అవ్వల్ (పోచమ్మ తల్లి ) ఆలయాన్ని దర్శించుకున్న ఆత్రం సుగుణక్క

**జన్నారం 13ఏప్రిల్ తెలంగాణ వీణ**

ఆదివాసుల ఆరాధ్య దైవం కనక పరివార్ ఇంటి దేవత,మోతిగూడ కన్నెపల్లి అవ్వల్ (పోచమ్మ తల్లి ) దేవస్థాన అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు.శనివారం అర్ధ రాత్రి కొమురం భీం జిల్లా లింగాపూర్ మండలం కన్నెపల్లి గ్రామములో చైత్ర మాసాన్ని పురస్కరించుకుని అవ్వల్ (పోచమ్మ తల్లి ) ఆలయంలో తెలంగాణ,మహారాష్ట్ర భక్తులతో కలిసి మహా పూజా కార్యక్రమంలో సుగుణక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ ఆదివాసి సమాజంలో పోచమ్మ తల్లులైన ఏడుగురు అక్క చెల్లెల్లు వన దేవత తల్లులను చైత్రమాసంలో ఆదివాసులు పవిత్రంగా ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు. ఈరోజు తన తల్లిగారి కుటుంభం పవిత్రంగా పూజలు చేసే వనదేవతను దర్శించుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం ఆలయ అభివృద్ధిపై ఆదివాసి పెద్దలతో ప్రత్యేక సమావేశం అయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కనక జంగు, పరిచకి రామారావు, కనక భుచ్చిరాం, లింబారావ్, హన్మంత్,మారుతీ, మాణిక్ రావ్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ జడ్పీటీసీ తేరా గోవర్ధన్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

### తేరా గోవర్ధన్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

### బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**పెద్ద అడిశర్లపల్లి ఏప్రిల్ 13 తెలంగాణ వీణ**

పి.ఏ.పల్లి మండల మాజీ జడ్పీటీసీ తేరా గోవర్ధన్ రెడ్డి పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం పిఏపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తేరా గోవర్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......గోవర్ధన్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు.గోవర్ధన్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**రామాయంపేట తెలంగాణ వీణ**

డాక్టర్,బిఆర్ అంబేద్కర్ 134,వ జయంతి వేడుకలు నేడు ఘనంగా నిర్వహించాలని రామాయంపేట అంబేద్కర్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్,134 వ జయంతి వేడుకలు యావత్ భారత దేశంలో ఘన%శీ%గ మరుపు కునే పండుగ అంబేద్కర్ జయంతి పండుగ అని వారు అన్నారు.మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో నేడు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేయుట... ఉదయం.9.గంటలకు బైక్ ర్యాలీ.... మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం... సాయంత్రం.డాక్టర్, అంబేద్కర్ శోభ యాత్ర జరుగుతుందని వారు అన్నారు. అనంతరం... మహనీయుల జయంతి వేడుకలు..బాబు జగ్ జీవన్ జయంతి మహాత్మ జ్యోతి బాపూలే పూలే జయంతి సంబరాలు జరుగుతాయని వారు తెలిపారు...పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాని విజయవంతం చేయాలని వారు ఆదేశించారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఆరంభించిన బిజెపి






**తెలంగాణ వీణ బాచుపల్లి**

దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని ఏప్రిల్ 13 నుండి 25 తేదీ వరకు వివిధ కార్యక్రమాలనీ చేపడుతుంది.అందులో భాగంగా బాచుపల్లి బిజెపి అధ్యక్షులు ప్రసాద్ రాజు మరియు బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో డివిజన్ల వారిగా కార్యకర్తలు ర్యాలీలు నిర్వహించి పాదయాత్రగా బయలుదేరి రాజీవ్ గాంధీ నగర్ చౌరస్తాలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం మంచి నీటితో శుభ్రము చేసి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు.ప్రసాద్ రాజు మాట్లాడుతూ నిజమైన భారత రాజ్యాంగ పరిరక్షణ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో బీజేపీ ద్వారానే సాధ్యమైందని కొనియాడారు.ఈ కార్యక్రమానికి బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగ రాజు,కార్యవర్గ సభ్యులు గజ్జెల్లి సంతోష్ కుమార్ పార్లమెంట్ మీడియా కన్వీనర్ సుమన్ రావు జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్,సాయి కృష్ణారెడ్డి మండల నాయకులు నారాయణ మూర్తి, అశోక్ నాయక్,శివప్రసాద్,దినేష్, బీజేవైఎం అధ్యక్షులు భూపాల్ రెడ్డి,ఉదయ్ కిరణ్,సురేష్ గోపతి, ప్రహ్లాద్,గణేష్ బైరం పవన్,కార్తీక్, ధన,గోపాల కృష్ణం రాజు,ప్రవీణ్ తదితర బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక దారుడ్యానికి దోహద పడుతాయి

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 13 :**

యువత క్రీడారంగంపై దృష్టి సారించాలని మానసికోల్లాసం, శారీరక దారుడ్యానికి దోహద పడుతాయని గ్రామ మాజీ సర్పంచ్ చీదు శ్రీనివాస్ రెడ్డి, దళిత సేన నాయకులు తుంకి మల్లేష్, జంగయ్య అన్నారు. మలక్‌పేటలో అంబేద్కర్-బాబు జగ్జీవన్‌రామ్ ప్రీమియర్ లీగ్ సీజన్-2 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంది మంచి మార్గంలో నడవాలంటే క్రీడలు ఎంతో దొహద పడుతాయాన్నారు. చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారిస్తే మంచి రికార్డులతో పాటు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిచడంతో పాటు స్నేహబంధం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు బాబు, నర్సింహా, కృష్ణ, నాయకులు తుంకి మల్లేశ్, జంగయ్య, అర్జున్, వెంకటేశ్, గణేష్, భాస్కర్, రమేశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.




# ట్రస్మా మేడ్చల్ జిల్లా కమిటీ ఎన్నిక
## అధ్యక్షులు గా శ్రీకాంత్ రెడ్డి
## ప్రధాన కార్యదర్శి గా బిర్రు ఆంజనేయులు
## కోశాధికారి గా గిరిబాబు ల నియామకం

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 13**


తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యం సంఘం (ట్రస్మా) మేడ్చల్ జిల్లా నూతన కమిటీని ఆదివారం శామీర్ పేట లో జరిగిన ఒక కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాప్రా మండలం కు చెందిన శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ కు చెందిన బిర్రు ఆంజనేయులు, కోశాధికారిగా మేడ్చల్ చెందిన గిరిబాబు లను ఎన్నుకున్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, అధికార ప్రతినిధి రామచందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్, గౌనె హనుమంత్ రెడ్డి, రాంనర్సయ్య లు హాజరై ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు ఎన్నికల సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చలు జరిపిన ఎన్నికల అధికారులు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారం పై నిరంతరం పాటుపడతామన్నారు. మునుముందు మన ముందు ఎన్నో సమస్యలు ఎదురు కాబోతున్నాయని స్పష్టం చేశారు. వాటన్నిటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు. ఎన్నికల అధికారులుగా రాంచందర్, రాంరెడ్డి, సత్యారెడ్డి లు వ్యవహరించారు.




# సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ సికింద్రాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సాయికుమార్ శ్రీకాంత్

**తెలంగాణ వీణ, హైదరాబాద్..**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ సికింద్రాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సాయికుమార్ శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు యంగ్ బ్రిగేడ్ రాష్ట్ర అధ్యక్షులు తేళ్ల శ్రవణ్ కుమార్ నియామక పత్రాన్ని శ్రీకాంత్ కు అందజేశారు. ఆయన సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందినవారు. ఈ సందర్భంగా సాయికుమార్ శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.



# రైతులతో బిజెపి నాయకుల ముఖాముఖి

**హైదరాబాద్, తెలంగాణ వీణ**

మర్రికుంట. గడ్డిపల్లి గ్రామంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం భాగంగా ఆదివారం రైతులతో బీజేపీ నాయకులు రామినేని అశోక్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామినేని అశోక్ మాట్లాడుతూ రైతులు పొలంలో పనిచేస్తున్న రైతు కూలీలతో సన్న బియ్యం గురించి వివరిస్తూ , కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల గురించి అబద్ధపు ప్రచారాలు చేస్తూ రాజకీయం చేస్తున్న పార్టీల గూర్చి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు చిత్తలూరి సోమయ్య సారథ్యంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు , బూత్ అధ్యక్షులు సుందరి లక్ష్మీ నరసయ్య , సుందరి నాగేశ్వరరావు, శ్రీరాములు మర్రికుంట గ్రామ బిజెపి అధ్యక్షులు కుక్కడప్ప లక్ష్మయ్య , చంద్రయ్య మరికొంతమంది రైతులు పాల్గొన్నారు .





# మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి

## మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి

**తెలంగాణ వీణ/నాచారం:**

మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ, మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతిని నాచారం లో ఘనంగా నిర్వహించారు. సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్‌గా, పలుమార్లు ఎమ్మెల్యేగా పనిచేసి అన్నివర్గాల ప్రజలకు ఎనలేని సేవలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ఆయన సేవలకు గుర్తుగా ట్యాంక్ బండ్ పై విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణా రెడ్డి, రాజా రెడ్డి, మహేష్ యాదవ్, బొల్లం నరేష్, నూతలకంటి రాజు, రమాకాంత్ లోకే, లోకేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, కిషోర్ కుమార్, తన్నీరు రాకేష్, సునీల్ రెడ్డి, క్రాంతి కిషోర్, బాలు యాదవ్ మరియు ఎస్.ఎస్.ఎస్ యువసేన సభ్యులు విజయ్ కుమార్ సింగ్,శ్రీధర్ జాదవ్, కర్ణాకర్, శ్రీకాంత్, అక్షంత్, వాలి, కమల్, సెబాస్టియన్, జెస్సీ, వహీద్, బ్లీసీన్, నాసిర్, అలోక్, సాత్విక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# చిన్నక్రాంతి కాలనీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు..

**తెలంగాణ వీణ/నాచారం:**

కార్పొరేషన్ పరిధి చిన్నక్రాంతి కాలనీలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని చిన్నక్రాంతి కాలనీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్,కొత్త కిషోర్ గౌడ్,కుర్రి శివశంకర్, రాసాల కుమార్ యాదవ్,గౌరిగే నరసింహ కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. హనుమాన్ స్వామి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి పండుగను జరుపుకుంటూ శాంతియుత వాతావరణం నెలకొల్పాలని సూచించారు. అదేవిదంగా బండి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ నిర్వహించారు.హనుమాన్ శోభాయాత్ర లో కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.







# రైతులతో బిజెపి నాయకుల ముఖాముఖి

**తెలంగాణ వీణ/హైదరాబాద్:**

మ(రికుంట. గడ్డిపల్లి గ్రామంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం భాగంగా ఆదివారం రైతులతో బీజేపీ నాయకులు రామినేని అశోక్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామినేని అశోక్ మాట్లాడుతూ రైతులు పొలంలో పనిచేస్తున్న రైతు కూలీలతో సన్న బియ్యం గురించి వివరిస్తూ , కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల గురించి అబద్ధపు ప్రచారాలు చేస్తూ రాజకీయం చేస్తున్న పార్టీల గూర్చి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు చిత్తలూరి సోమయ్య సారథ్యంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు , బూత్ అధ్యక్షులు సుందరి లక్ష్మీ నరసయ్య , సుందరి నాగేశ్వరరావు, శ్రీరాములు మ(రికుంట గ్రామ బిజెపి అధ్యక్షులు కుక్కడప్ప లక్ష్మయ్య , చంద్రయ్య మరికొంతమంది రైతులు పాల్గొన్నారు .





# తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీ లలో పనిచేస్తున్న కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులరైజేషన్ చేయాలనీ ఉస్మానియా యూనివర్సిటీలో కార్యచరణ సమావేశం..






**తెలంగాణ వీణ/ఓయూ:**

తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులరైజేషన్ చేయాలనీ గత వారంరోజులుగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తున్నప్పటికి ప్రభుత్వం ఇప్పటి వరకు మాకు ఎలాంటి హామీ ఇవ్వలేదు. కావున ఇకపై అన్ని యూనివర్సిటీ లలో ఉద్యమాలను ఉధృతం చేయాలనీ ఈ రోజు 12 యూనివర్సిటీ ల ప్రతినిధులు ఉస్మానియా యూనివర్సిటీ లో వేల్పుల కుమార్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసుకొని భవిష్యత్ కార్యాచరణ ను నిర్ణయించడం జరిగింది.

**కార్యాచరణ..**

1) వచ్చే మంగళవారం (15-04-2025) రోజు నుండి నిరవధిక సమ్మెకు నోటీసు ఇచ్చి యూనివర్సిటీ లలో ధర్నా కార్యక్రమాలు చేయాలనీ.

2) 16 మరియు 17 వ తేదీన ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద రెండు రోజులు మహా ధర్నా.

3) 19 నుండి నిరవధిక సమ్మె చేయాలనీ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులను, ప్రజాసంఘాలను, విద్యార్థులను పిలిచి తమ రెగ్యులరైజేషన్ సమస్యన్ని ప్రజలకు మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ ధర్మతేజ ఓయూ, డాక్టర్ వేల్పులకుమార్ ఓయూ, డాక్టర్ ఉపేందర్ ఐలమ్మ. యు , డాక్టర్ విజేందర్ రెడ్డి ఓయూ , డాక్టర్ చిర్రరాజు కెయు , డాక్టర్ తాళపల్లి వెంకటేష్ ఓయూ, డాక్టర్ రమేశ్వర్ ఓయూ, డాక్టర్ శ్రీధర్ రెడ్డి పి.యు, డాక్టర్ సురేష్ నాయక్ జె యేన్ టి యు, డాక్టర్ నారాయణగుప్తా టి. యు డాక్టర్ ఓ. కృష్ణయ్య ఓయూ,డాక్టర్ సి హెచ్ వెంకటేష్ ఓయూ డాక్టర్ టి. తిరుపతి ఓయూ, డాక్టర్ చంద్రశేఖర్ కె. యు , డాక్టర్ రాజేష్ జె.యె. టి. యు. ఎస్,డాక్టర్ స్వప్నా రెడ్డి ఎం. జి.యు, డాక్టర్ అవినాష్ అంబేద్కర్ యు డాక్టర్ కిషోర్అంబేద్కర్. యు, డాక్టర్ మహేందర్ ఓయూ డాక్టర్ ఆనంద్ ఓయూ. డాక్టర్ జగన్ జె. యె. టి. యు.

# సోమారంలో సన్న బియ్యంతో సహపంక్తి భోజనం

**నేరేడుచర్ల,ఏప్రిల్ 13 ( తెలంగాణ వీణ )న్యూస్ :**

మండలంలోని సోమారం గ్రామంలో జై భీమ్, జై బాబు, జై సంవిధాన్, రాహుల్ గాంధీ ప్రారంభించిన కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో సన్నబియ్యంతో సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి, చిల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ రమణారెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్, సోమారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కె రహీముద్దీన్,అజయ్, పిఎసిఎస్ డైరెక్టర్ పెద్దపంగ ముత్తమ్మ, మార్కెట్ డైరెక్టర్ దండా సంజీవరెడ్డి,మామిడి శీను, అజయ్, ప్రవీణ్,రవి, సత్తార్, భుజంగరావు,కర్ణాకర్, వెంకన్న,గోపి,జానయ్య, అజీజ్,రంగప్ప, సొందుమియా, అబ్బాస్, కళ్యాణ్,విజయ్,దొరపల్లి సోమయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి వినతిపత్రం అందజేసిన ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి..

**తెలంగాణ వీణ/ఓయూ:**

పరిశోధక విద్యార్థులకు ఫెల్లోషిపులు ఇవ్వాలి యూనివర్సిటీ లలో టీచింగ్, నాన్ టీచింగ్ మరియు ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలని. మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి వినతిపత్రం ఇచ్చిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి




# లాలాపేటలో ఘనంగా పామ్ సండే వేడుకలు

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక డివిజన్ పరిధిలోని పలు చర్చీల ఆధ్వర్యంలో ఆదివారం పామ్ సండే(మట్టల ఆదివారం) వేడుకలను ఘనంగా నిర్వహించారు. లాలాపేటలో క్రైస్తవులు కర్జూరపు మట్టలను చేత పట్టుకుని హొసన్నా జయం అంటూ క్రైస్తవ గీతాలను ఆలపిస్తూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. రెండు వేల సంవత్సరాల క్రితం యేసు క్రీస్తు సర్వమానవాళి పాప విమోచనకు భూమిపైకి వచ్చిన విషయాన్ని సందేశాత్మకంగా ప్రకటించారు. అనంతరం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో బెత్లహేమ్ ఎవాంజలికల్ బాప్టిస్టు చర్చి పాస్టర్ ఆచార్య ఆహరోన్ తీగుళ్ల, లోగోస్ గాస్పల్ చర్చి పాస్టర్ రెవరెండ్ సుదర్శన్, ఏలిషమ్మ, క్రైస్తవులు పాల్గొన్నారు.






# వక్ఫ్ బిల్లు పై ముస్లిం సంఘాల ఆందోళన నిరసన లో పాల్గొన్న ముస్లింలు

**తెలంగాణ వీణ/నాచారం:**

ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేసిన వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ముస్లింలు, ముస్లిం సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ ముస్లిం సంఘాలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్, లిబర్టీ మీదుగా ట్యాంక్ బండ్ మీదుగా నిర్వహించిన భారీ ర్యాలీలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్టిఆర్ విగ్రహం వద్ద గల కుత్బాషాహి మస్జీద్ నుండి ముస్లింలు భారీ ర్యాలీగా బయలుదేరి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. వక్ఫ్ చట్టంతో వక్ఫ్ ఆస్తులను నాశనం చేయడానికి, ముస్లింల మనోభావాలను దెబ్బతీసేందుకే బీజేపీ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లు చట్టాన్ని తీసుకొచ్చిందని ఈ సందర్భంగా ఆయా సంఘాల నేతలు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్, మొహబూబ్ అలీ, అలీం, షఫీ, ఖాదర్,హమీద్, పాషా,మన్నన్,ఉరూజ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తెలంగాణ వీణ మోత్కూరు ఏప్రిల్ 13**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం మున్సిపాలిటీ కేంద్రంలోని బిసి కాలనికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గొలుసుల కృష్ణ, గొలుసుల రాజు ఇరువురు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడినందున వారికి జిల్లా కాంగ్రెస్ నాయకులు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గుర్రం లక్ష్మీనరసింహ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ 1క్వింటా 25 కిలోల బియ్యం అందజేసినారు. ఈ సందర్భంగా గుండెగోని రామచంద్రు గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు,మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బద్దం నాగార్జున రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మందుల సురేష్,సుంకిశాల అనిల్, పల్లపు సమ్మయ్య, గొలుసుల సోమయ్య, గొలుసుల దుర్గయ్య, రంగారెడ్డి, బందెల రవి,పాలోజు శేఖరా చారి,కృష్ణయ్య,రాజు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## - హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్

**చిగురు మామిడి, ఏప్రిల్ 13: తెలంగాణ వీణ:**

మండల రైతు సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆదివారం మండలంలోని ఇరవై ఒక్క వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు వరి ధాన్యం కేంద్రాలను నేటి నుంచి ప్రారంభిస్తామన్నారు. ఎఫ్ ఏ క్యూ వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలన్నారు. రైతులకు ఎలాంటి కష్టం నష్టం వాటిల్లకుండా రాష్ట్ర ప్రభుత్వ ఆశయమన్నారు. రైతు భరోసాతో రైతులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి రైతుల భవిష్యత్తును బంగారంగా మార్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఆయన కొనియాడారు. రైతులకు విన్నపం రైతులు ద లారి వ్యవస్థను నమ్మకుండా ప్రభుత్వానికి ధాన్యాన్ని అమ్మండి అన్ని రకాల ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ 134 వ జయంతి విజయవంతం చేయండి

## జన్నారం మండలం అంబేద్కర్ సంఘం -అధ్యక్షుడు సిటీమల భరత్ కుమార్

**జన్నారం 13 ఏప్రిల్ ( తెలంగాణ వీణ )**

బహుముఖ ప్రజ్ఞశాలి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకొని నేటిసోమవారం ఉదయం 9:300 గంటలకు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని దీనికి అంబేద్కర్ వాదులు, బహుజనవాదులు, అన్ని పార్టీల నాయకులు,బీసీ కుల సంఘాల నాయకులను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తూ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహిస్తాద్దామని అందరినీ ఆహ్వానిస్తున్నామని జన్నారం మండలం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సిటిమల్ల భరత్ కుమార్ ఆదివార ఒక ప్రకటనలో కోరారు. దేశం లో వెళ్ళానుకుపోయిన సామాజిక రుగ్మ తలను రూపుమాపడానికి జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప హక్కుల ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. వారి త్యాగలను స్మరిస్తూ నివాళులు అర్పిద్దామని సిటిమల భరత్ కుమార్ కోరారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
జనరల్
NEWS
సోమవారం 14 ఏప్రిల్ 2025

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

**తెలంగాణ వీణ వలిగొండ మండలం ఏప్రిల్ 13**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఈ నెల 27 న వరంగల్ లో నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో 24 సంవత్సరాల క్రితం స్థాపించిన టిఆర్ఎస్ పార్టీ 24 వసంతాలు పూర్తి చేసుకొని 25 వసంతంలో అడుగిడుతున్న సందర్భముగా బిఆర్ఎస్ పార్టీ వరంగల్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు లక్షలాదిగా ప్రజలు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని, అబద్ధాల పునాదులమీద రాష్ట్రంలో పాలన కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం వరంగల్ లో జరిగే బహిరంగ సభను అడ్డుకునే ప్రయత్నం చేసిన ప్రభుత్వానికి హైకోర్టు వేసిన మొట్టికాయలతో దిగివచ్చి సభకు అనుమతి ఇవ్వడం తొలి విజయం గా భావిస్తున్నామని అన్నారు. కేసీఆర్ ను 3 వ సారి ముఖ్యమంత్రిగా చేయడం కోసం తెలంగాణ ప్రజలు వచ్చే సాధారణ ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లమాల కృష్ణ, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి బూరుగు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఈ నెల 15 నుండి 17 వరకు స్థానిక శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయం నుండి యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామీ పాదాల చెంతకు చేపడుతున్న మహా పాదయాత్రకు మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు గొంగిడి సునీతా, గ్యాదరి కిషోర్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి లు పాల్గొంటున్నారని, ఈ ప్రాంతం నుండి యువకులు, విద్యార్థి సంగం నాయకులు, బిఆర్ఎస్ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, మొగుళ్ళ శ్రీనివాస్, పనుమటి మమతా నరేందర్ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, పలుసం రమేష్, ఆకుల వెంకన్న, కేశిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఎండి అఫ్రోజ్, పలుసం రాజు, కోడితాల నాగరాజు , మర్రి వెంకటేశం, జక్కిడి శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, స్వామీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుక కు హాజరై ఆశీర్వదించిన

**- జనగామ ఎమ్మెల్యే - పల్లా**

**బి ఆర్ ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి - క్యామ**

**తెలంగాణ వీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 13**

కొంగరకలాన్ లోని పి.ఎస్.ఆర్ శ్లోక కన్వెన్షన్ హాల్ లో జరిగిన జనగామ జిల్లా మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బండ పద్మ యాదగిరి రెడ్డి కుమారుడు మణికిరణ్ రెడ్డి,సంఘవి రెడ్డి ల వివాహానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,తో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహాన్ని పాలతో కడిగిన బిజెపి నేతలు

**తెలంగాణ వీణ మోత్కూరు ఏప్రిల్ 13**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం దేశానికి సేవ చేసినటువంటి మహాత్ములను స్మరించుకుంటూ బిజెపి దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు మండల పార్టీ అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్ పాలడుగులో పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల రెడ్డి మోత్కూర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పాలతో కడిగి శుద్ధి చేసినారు. ఈ సందర్భంగా చాడ మంజులారెడ్డి మధుసూదన్ యాదవ్ లు మాట్లాడుతూ మూడవసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని అసలైన భారత రాజ్యాంగ రక్షకులు భారతీయ జనతాపార్టె అని అన్నారు. కాంగ్రెస్ భారత రాజ్యాంగాన్ని సవరణలతో కూని చేసిందని అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చింది బిజెపి అని గుర్తు చేశారు.దళితులు బీసీలు అందరూ బిజెపి వైపు చూస్తున్నారని చెప్పారు. బిజెపి గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా నాలుగవ బూత్ లో అధ్యక్షురాలు టంగుటూరి ధనలక్ష్మి వెంకన్న జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొనతం నాగార్జున రెడ్డి, గౌడ్ శ్రీనివాస్ ,దొంతి నర్సిరెడ్డి ,చేకూరి మల్లేష్, ఎడ్ల రాము, కందుకూరి ప్రకాష్, ముత్తినేని తిరుమలేష్ ,సజ్జనం మనోహర్, అన్నెపు సత్యనారాయణ, రాధారపు మల్లేశం, బరిగల రామనరసయ్య, బరిగల పుల్లయ్య, నల్ల పోగుల వెంకన్న, బత్తిని సతీష్, గుదే మధు, మహిళా మోర్చా నాయకురాలు మరాఠీ విజయలక్ష్మి ,మాదాసోమేశ్వరి, బిసు మధు,టంగుటూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# యాదవులకు రాజకీయ అవగాహన తరగతులలో పాల్గొన్న బాత్క నరేష్ యాదవ్

**తెలంగాణ వీణ రామన్నపేట మండలం ఏప్రిల్ 13**



యాదాద్రి భువనగిరి భువనగిరి పట్టణంలో యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్,జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం యాదవులకు రాజకీయ అవగాహన తరగతుల కార్యక్రమం నిర్వహించారు.

రాబోయే కాలంలో యాదవులకు రావలసిన విద్యా పరమైన హక్కులు,రాజకీయ పరమైన హక్కులు,రాజ్యాధికారం కోసం పోరాడదామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బాత్క నరేష్ యాదవ్,రామన్నపేట మండల అధ్యక్షులు గోగు వెంకటేశ్వర్లు యాదవ్, ప్రధాన కార్యదర్శి చల్ల ఆనంద్ యాదవ్,రేపాక లింగస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# లక్ష్మాపూర్ లో స్వచ్ఛ భారత్

**రామాయంపేట తెలంగాణ వీణ**

డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహం వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ భూత్ అధ్యక్షులు రావుల బాలరాజ్ పార్టీ సీనియర్ నాయకులు కాసుల స్వామి భాను ప్రకాష్ మహేష్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



# వనజీవి రామయ్య కి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన నివాళి

**నేరేడుచర్ల (తెలంగాణ వీణ) న్యూస్.**

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ప్రముఖ వనజీవి దరపల్లి రామయ్య కి ఘనంగా నివాళులు అర్పించడమైంది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జిలకర.రామస్వామి,జోన్ చైర్మన్ లయన్ చల్లా ప్రభాకర్ రెడ్డి "రామయ్య తన జీవితం అంతా ప్రకృతి పరిరక్షణకు అంకితమవుతూ లక్షలాది మొక్కలు నాటి మన సమాజానికి స్ఫూర్తిగా నిలిచారు. మనం కూడా ఆయన మార్గాన్ని అనుసరిస్తూ ప్రతి ఒక్కరం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి. అప్పుడు మాత్రమే కాలుష్యం తగ్గి జీవన విధానంపై మెరుగైన ప్రభావం పడుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, క్లబ్ కోశాధికారి షేక్ యూసుఫ్,యడవల్లి సత్యనారాయణ రెడ్డి,సుంకర క్రాంతి కుమార్,శ్రీనివాస్ , సుబ్బారావు,జంగయ్య,బాజీ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# 2005-2006 అపూర్వం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చిట్యాల, ఏప్రిల్ 12 తెలంగాణ వీణ న్యూస్ :**

ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు, కష్టం సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో చిట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది. రెండు దశబ్దాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహధర్మచరినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి. వచ్చిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల ఆవరణలో పొద్దు పోయే వరకు గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చింతల మహేందర్, మురహరి భానుచందర్, ఎండి నూర్జహాన్, జంగాపల్లి లక్ష్మి మిత్ర బృందం పాల్గొన్నారు.



# ఆత్మ రక్షణకు కరాటే సాధన అవసరం

**- ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్**

**- ప్రిన్సిపల్ కృష్ణప్రియ**

**సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా ఏప్రిల్-13తెలంగాణ వీణ**

ఆత్మ రక్షణకు కరాటే సాధన అవసరమని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. శనివారం స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో ఒకినవ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె వసంత్ కుమార్ చీఫ్ ఎగ్జామినర్,బ్లాక్ బెల్ట్ వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ క్రీడాకారులను అభినందిస్తూ కరాటే,మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఏకాగ్రత, పట్టుదల,మెమొరీ పవర్, సాహసం పెరుగుతుందని,ఆత్మరక్షణకు తోడ్పడుతుందని అన్నారు. గ్రాండ్ మాస్టర్ కే వసంత్ కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు కరాటే, మార్షల్ ఆర్ట్స్ క్రీడలను ప్రోత్సహిస్తున్న ఇండియన్ పబ్లిక్ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. చిన్న వయసులోనే కరాటే, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల మెంటల్ గా స్టామినా కూడా పెరుగుతుందని,రోగాలను దూరం చేస్తుందని, తల్లిదండ్రులు చిన్నారులను ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు బెల్ట్ లను సర్టిఫికెట్స్ లను ప్రధానం చేశారు.




# భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ పోస్టల్ యూనియన్ల నూతన కార్యవర్గం ఎన్నిక

**- ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం**

**బిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్....**

**కరీంనగర్ తెలంగాణ వీణ**

భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గ్రూప్ సి, పోస్ట్‌మాన్ , ఎమ్.టి.ఎస్ విభాగాలకు సంబంధించిన భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ యూనియన్ల నూతన కార్యవర్గాన్ని కరీంనగర్ ప్రధాన పోస్టాఫీస్ లో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా బిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్ మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి బిఎంఎస్ విశ్వసనీయ వేదికగా నిలుస్తుందన్నారు. ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా, నిరంతరం అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని తెలిపారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా ప్రతి ఉద్యోగి తన పనిని నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోస్టల్ సూపర్వైజర్ అసోసియేషన్ ఆర్ఆర్ కార్యదర్శి కె.వి. పవన్‌కుమార్ మాట్లాడుతూ బీఎంఎస్ లో చేరడం ఉద్యోగుల భవిష్యత్‌కు దోహదపడుతుందని, సంఘ బలమే హక్కుల సాధనకు మార్గమన్నారు. ఉద్యోగులు ఐక్యంగా నిలబడితే సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని ఆయన పేర్కొన్నారు. భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గ్రూప్ సి డివిజన్ అధ్యక్షునిగా పంగ అంజయ్య, ఉపాధ్యక్షునిగా బైరి ప్రదీప్, కార్యనిర్వాహక అధ్యక్షునిగా సకినాల అనిల్‌కుమార్, కార్యదర్శిగా నాగుల ఆంజనేయులు, సహాయ కార్యదర్శులుగా పి రమేష్, రాజమల్లు , సంఘటన కార్యదర్శిగా జంపాల సాయిక్రిష్ణ లను, భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ - పోస్ట్ మాన్ , ఎమ్ టి ఎస్ కరీంనగర్ డివిజన్ అధ్యక్షునిగా దాడి మల్లేశం, కార్యనిర్వాహక అధ్యక్షునిగా మిట్టపల్లి సదయ్య, కార్యదర్శిగా ఓరుగంటి విష్ణువర్ధన్, సహాయ కార్యదర్శిగా చౌహన్ లఖన్, కోశాధికారిగా రేగుల రాజ్ కుమార్ లని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని బి ఎం ఎస్ జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు

తెలంగాణ వీణ
నిజం నిర్భయ తెలుగు

సోమవారం 14 ఏప్రిల్ 2025




# ఎలుగుబంటి దాడిలో యువకుడికి తీవ్ర గాయాలు

## - కాట్రపల్లిలో భయం భయం

**హుజురాబాద్ 13 ఏప్రిల్ తెలంగాణ వీణ**

హుజురాబాద్ మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని పోచమ్మవాడ వద్ద ఆదివారం తెల్లవారుజామున బహిర్ భూమికి వెళ్లిన ఓ యువకుడి పై ఎలుగుబంటి దాడి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాట్రపల్లి గ్రామానికి చెందిన బాణాల హరీష్,(32) ఉదయం బహిర్భూమికి వెళ్ళగా ఈ ఘటన జరిగింది. ఎలుగుబంటిని గమనించిన హరీష్, సాహసోపేతంగా తప్పించుకునే ప్రయత్నం చేశాడు. అయితే, ఎలుగుబంటి అతని భుజంపై దాడి చేసి గాయపరిచింది. దాడిని అడ్డుకునే క్రమంలో అతని రెండు చేతి వేళ్ళు ఫ్రాక్చర్ కావడంతో వెంటనే జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఇటీవల కొన్ని రోజులుగా గ్రామంలో ఎలుగుబంటి సంచారం జరుగుతున్నట్లు గ్రామస్థులు ఫారెస్ట్ అధికారులకు రెండు సార్లు సమాచారం అందించినా, వారు తగిన చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వేసవి సెలవులు ప్రారంభం కావడంతో పిల్లలు బయట ఆడుకునే అవకాశం ఉంది. కాబట్టి దీంతో ఎలుగుబంటి దాడులకు గురయ్యే ప్రమాదం పెరిగినందున, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఎలుగుబంటిని బంధించి వన్యప్రాణి సంరక్షణ అధికారులకు అప్పగించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.





# మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభను జయప్రదం చేయండి: కటికం నర్సింగ్ రావు

**హైదరాబాద్ ఏప్రిల్ 13**

**తెలంగాణ వీణ :**

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ హైదరాబాద్ లో ఏప్రిల్ 15 మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు మన ఆలోచన సాధనా సమితి (ఎంఏఎస్ఎస్) ఆవిర్భావ సభను ఏర్పాటు చేసినట్లు మన ఆలోచన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని వేలాది బీసీ మేధావులను, విద్యావంతులను, కుల సంఘంలో ఉన్న మేధాలను, కార్మిక లోకంలో ఉన్న మేధావులను, బీసీ ఉద్యమకారులను, గతంలో పిలిచి మాట్లాడి వారి ఆలోచనలతో, మన ఆలోచన సాధనా సమితి రూపు దిద్దుకోబోతుంది.ఇక జాతీయ ఉద్యమ కాలం నుంచి వెనుకబడిన కులాలు హక్కుల కోసం అనేక ఉద్యమాలు నడిచాయి అందులో అతి ముఖ్యమైనది మహారాష్ట్రలో సాగిన మహాత్మ జ్యోతిబా పూలే సత్యశోధక్ ఉద్యమం, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో వచ్చిన అనేక ఉద్యమాలు బీసీల సాధికారత కోసం వచ్చినవే. బీసీలు వెనుక పడలేదు వెనకకు నెట్టి వేయబడ్డారు, జనాభాలో 60 శాతం పైగా ఉన్న బి సి లు అగ్రవర్ణాల ఆధిపత్యం లో వెనుకకు నెట్టి వేయబడ్డారు. బీసీల ఉనికి ప్రశ్నార్థకరమైన ఈ సమయంలో బీసీల ఐక్యతతోనే రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయస్థాపన సాధ్యం, బీసీలు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైనది కనుక మన ఆలోచన సాధనా సమితి రూపంలో తెలంగాణ సమాజం ముందుకు వస్తుంది సగటు మనిషి ప్రయాణం ఒక్క అడుగుతో మొదలవుతుంది అదే ఏప్రిల్ 15 హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో, చేతిలో చేయి వేసి, అడుగులో అడుగు వేసి, మన ఆలోచన సాధన సమితి చైతన్యంతో బీసీల ఉద్యమంలో నవ శకన్ని ఆవిష్కరించరించుకుందాం రండి తెలంగాణ బీసీ సోదరులారా ఐకమత్యాన్ని ప్రదర్శించుకుందాం అని కటికం నర్సింగ్ రావు పిలుపునిచ్చారు.





మన ఆలోచన సాధనా సమితి నాయకులు వడ్డేపల్లి దశరథసాగర్ మాట్లాడుతూ ఏప్రిల్ 15 జరిగే మన ఆలోచన సాధనా సమితి ఆవిర్భావ సభకు తెలంగాణ నలుమూలల నుంచి రాజకీయాలకు అతీతంగా, బీసీ సోదరులు,రాజకీయ నాయకులు, ఉద్యమకారులు, విద్యావేత్తలు, న్యాయవాదులు,కవులు, కళాకారులు, రచయితలు,వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొని ఆవిర్భావ సభను జయప్రదం చేసి, బీసీల ఐక్యతను చాటాలని కోరారు బీసీల చైతన్యమే లక్ష్యంగా కుల వృత్తులను ఏకం చేస్తూ రాజ్యాధికారం లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటికం నర్సింగ్ రావు సారధ్యంలో జరిగే మన ఆలోచన సాధనా సమితి ఆవిర్భావ సభను విజయ వంతం చేయాలని అయన అన్నారు.

# బీ.పీ మండల్ గారి 43 వ వర్ధంతి సందర్బంగా ఘన నివాళి

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 13,**

**తెలంగాణ వీణ**

బీ.పీ మండల్ గారి వర్ధంతిని పురస్కరించుకుని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని మండల్ ఆర్మీ తెలంగాణ, పూలే ట్రస్ట్, వివిధ బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల్ ఆర్మీ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు మ్యాకల శివశంకర్ యాదవ్ మాట్లాడుతూ

%"ఈ దేశంలో ప్రస్తుతం ఉన్న బీసీ ప్రభుత్వ ఉద్యోగులలో 90% మంది, బీ.పీ మండల్ గారి ప్రసాదించిన 27% రిజర్వేషన్ల వలన ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఆయన ప్రతిపాదించిన 40 సిఫార్సుల్లో కేవలం ఒకదానినే అమలు చేయడం వల్లే ఈ మార్పు సాధ్యమైంది. 2008 నుండి విద్యాసంస్థలలో అమలవుతున్న బీసీ రిజర్వేషన్ల వలన అనేకమంది ఐఐటీ, ఐఐఎం వంటి ప్రఖ్యాత విద్యాసంస్థల్లో ప్రవేశించి ఉన్నత శిఖరాలను చేరుకున్నారు. మిగతా సిఫార్సులు కూడా అమలైతే, బీసీలు దేశంలో మిగతా సామాజిక వర్గాలతో సమానంగా అభివృద్ధి చెంది, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన స్థితి నుండి బయటపడతారు" అని తెలిపారు.

అలాగే, బీపీ మండల్ కి భారతరత్న పురస్కారాన్ని ప్రకటించి, ఆయన సేవలకు సరైన గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా, పూలే ట్రస్ట్ వ్యవస్థాపకులు పచ్చిపాల సుబ్బయ్య గారు మాట్లాడుతూ %-

%"ఈ దేశంలో బీసీలు నెత్తిన పెట్టుకుని పూజించాల్సిన వ్యక్తి బీపీ మండల్ గారు. ఆయనను గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉంది. బీసీల కోసం దేశంలోని అన్ని జిల్లాలు తిరిగి ప్రామాణిక సర్వే చేసిన కమిషన్ %-% మండల్ కమిషన్" అని స్పష్టం చేశారు. బీసీల అస్తిత్వ పోరాటానికి మార్గం చూపిన మహనీయుడని, చీకట్లో మగ్గిపోతున్న



బీసీల జీవితాలను వెలుగులోకి తీసుకొచ్చిన పోరాట యోధుడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల్ ఉద్యమం పుస్తకాన్ని అందరికీ పంచడం జరిగింది. మండల్ వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఇవ్వటం జరిగింది

ఈ కార్యక్రమంలో వెంకటయ్య (%దీజూా%), స్వేరో శివ శంకర్, కళ్యాణ్ (బీఎస్పీ), జనార్ధన్(బుడగ జంగాల హక్కుల పోరాట సమితి), నాయి బ్రాహ్మణ సంఘం కానుగుల శ్రీనివాసులు ,శివుడు, మరియు వేణుగోపాల్,శ్రీ కుమార్, నరేష్,వివిధ బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, బహుజన నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ కార్పొరేషన్ కు వచ్చే ప్రతి పైసా ముదిరాజ్ పేద బిడ్డలకే

## - ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**తెలంగాణ వీణ హైదరాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం నుండి ముదిరాజ్ కార్పొరేషన్ కు వచ్చే ప్రతి పైసా ముదిరాజ్ పేద బిడ్డలకే అందిస్తానని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ టివోలీ గార్డెన్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ కులస్తుల కోసం ముదిరాజ్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిందని మన ముదిరాజ్ లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఒక ప్లాట్ ఫామ్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ ప్లాట్ ఫామ్ ను ప్రతి ముదిరాజ్ బిడ్డ వినియోగించుకొని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలన్నారు.కోకాపేట లో 5 ఎకరాల స్థలం ఉందని ఆ స్థలంలో ముదిరాజ్ భవన్ ను కట్టిస్తానని ఆయన వెల్లడించారు.పార్టీలకతీతంగా ముదిరాజ్ నాయకులంతా ఏకమై ముదిరాజు కులస్తులను ఆర్థికంగా ఎదిగే విధంగా సహాయ సహకారాలు అందించాలన్నారు.ఈ విషయంలో ముదిరాజ్ జర్నలిస్టులు సహకరించి రాష్ట్రంలో ఉన్న పేద ముదిరాజ్ బిడ్డలకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు.గత పాలకులు ముదిరాజ్ కులస్తులను విభజించి పాలించారని... అందుకే మనమంతా వెనుక పడ్డామన్నారు.అనంతరం జర్నలిస్టు సంఘం నాయకులు చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం గౌరవ అధ్యక్షులు బలరాం,రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు చింతల నీలకంఠం,ప్రధాన కార్యదర్శి బోయిన శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గడ్డమీద శ్రీశైలం, గోనెల కుమార్,ఇండస్ట్రీ అధ్యక్షుడు ప్రభాకర్,అడ్వకేట్ ముదిరాజ్ సంఘం వినోద్ కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సుగ్రీవుడు,రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టు సంఘం నాయకులు సతీష్,శివ,మల్లికార్జున్ , భూమయ్య,శివన్న, హరికుమార్,చింతల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పాండురంగ ముదిరాజ్, నాయకులు ఎల్లంపల్లి నర్సింలు ముదిరాజ్, ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం కుత్బుల్లాపూర్ గౌరవ అధ్యక్షులు బాన్నాడ వెంకటేష్ ముదిరాజ్, అధ్యక్షులు జెల్ల శివ ముదిరాజ్, నిరుడి శివ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గమాత ను దర్శించుకున్న పోనుగోటి ఘన స్వాగతం పలికిన ధర్మకర్త విజయలక్ష్మి పాల్గొన్న పీఎస్ఆర్ అభిమానులు

**ధర్మారం - తెలంగాణ వీణ ఏప్రిల్ 13**

ధర్మారం ఎర్రగుంటపల్లి దుర్గామాత ను పోనుగోటి శ్రీనివాస రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ధర్మకర్త నూతి విజయలక్ష్మి శ్రీనివాసరావును శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి సహకరించాలని విజయలక్ష్మి కోరడంతో వెంటనే స్పందించిన శ్రీనివాసరావు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజి వి ఎస్ ఎస్ చైర్మన్ దేవి జనార్ధన్ మాజీ ఎంపిటీసీ పాలకుర్తి రేణుక మాజీ మార్కెట్ వైస్ చెర్మెన్ పాలకుర్తి రాజేశం గౌడ్ దేవి రాజలిగయ్య దేవి అఖిల్, బెక్కెం జనార్దన్, అమరపెల్లి లక్ష్మణ్, గాజుల లక్ష్మణ్ ,కంసాని ఎల్లయ్య, బొల్లి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా రథోత్సవం

**కృష్ణ తెలంగాణ వీణ**

మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలంలోని గుడేబల్లూర్ గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి రథోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు.

తెల్లవారుజామున 5 గంటలకు పుష్పాలతో అలంకరించిన మహా రథోత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో గోవింద నామ స్మరణతో ముందుకు లాగారు. ఆనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.ఆలయ పూజారి ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు. సాయంత్రం పాల ఉట్లు ఘనంగా నిర్వహించారు.ఈ జాతర మహెూత్సవాలకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర , తెలంగాణ ప్రాంతాల భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించి దర్శించుకున్నారు.



# యాపట్లలో సన్న బియ్యం పంపిణీ మాజీ సర్పంచ్ రంగినేని రమేశ్ రావు

**నాగర్ కర్నూల్ :ఏప్రిల్ 13, తెలంగాణ వీణ**

పెద్దకొత్తపల్లి మండలం యాపట్లలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ రంగినేని రమేశ్ రావు ప్రారంభించారు. మాట్లాడుతూ.. పేదప్రజలు ఆకలి తీర్చేందుకే సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. కార్యక్రమంలో సీతారాం నాయక్, అజయ్, జహంగీర్, బిచ్చన్న, బాలచందర్, శ్రీశైలం, డిలర్ రాజయ్య .పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం సిఐటియు బైక్ ర్యాలీ

**సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ -13తెలంగాణ వీణ**

సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ లో భాగంగా సిఐటియు సుల్తానాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ కెనాల్ వద్ద నుండి సుల్తానాబాద్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ ఏప్రిల్ ఆరు నుంచి పద్నాలుగు వరకు సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందని, అందులో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించామని, దేశంలో కులవివక్ష, అంటరానితనం, సామాజిక అని వేత కు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని, సిఐటియు లక్ష్యమైన కార్మిక వర్గ రాజ్య స్థాపన కావాలంటే దేశంలో నేడు కుల అంతరాలు పోయి, కుల నిర్మూలన జరిగి, మనుషులంతా సమానమనే చైతన్యాన్ని కార్మిక వర్గంలో కల్పించడం కోసం, అణగారిన వర్గాలకు అండగా నిలవడం కోసం ఈ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని అన్నారు. నేటికి ఉద్యోగులు, కార్మికులు వివక్షను ఎదుర్కొంటున్నారని, ఎస్సీ, ఎస్టీ కులాల నుండి వచ్చిన కార్మికులకు, ఉద్యోగులకు ఇంటి కిరాయి ఇవ్వడానికి అగ్రవర్ణాల వారు సంకోచిస్తున్నారని, భోజనాలు చేసే దగ్గర, పని స్థలాల్లో కూడా రిజర్వేషన్ తో వచ్చిన వాళ్ళు అనే తక్కువ చూపు చూసే ధోరణి ఉందని, ఇలాంటి వివక్ష, సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఏకధాటిపైకి రావాలని అన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని పక్కనపెట్టి, మనవాద సిద్ధాంతాన్ని అమలు చేసి, దేశంలో కుల వ్యవస్థను పెంచి పోషించే విధంగా మతోన్మాదం పేరుతో ప్రజలను చీల్చి తన పబ్బం గడుపుకునే విధానాలను అనుసరిస్తుందని, ఈ మహనీయుల జయంతులు, వర్ధంతుల సందర్భంగా భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, మనవాదాన్ని తిరస్కరిద్దాం అనే నినాదంతో కృషి చేయాల్సినటువంటి అవసరం ఉందని అన్నారు. జిల్లాలో ఎక్కడ కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అణిచివేత వ్యక్తమైన సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు వాటికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ బైక్ ర్యాలీలో సిఐటియు సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, రైస్ మిల్ గుమస్తాల యూనియన్ అధ్యక్షులు మాతంగి రాజమల్లు, మున్సిపల్ యూనియన్ నాయకులు మహంకాళి మల్లేష్,లక్ష్మణ్, సురేష్ రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం ఉపాధ్యక్షులు, కిరణ్. బండారి స్వామి, కొల్లూరి రాజు, శీను, భరత్, బండారి తిరుపతి, అజీజ్, మహేష్. రాజు, సతీష్, వసంత్, సంతు, మల్లేష్, సాగర్, శివ ప్రసాద్, రాజయ్య, రాజమౌళి, వెంకటస్వామి, ఇమ్రాన్, బండి ఓదెలు, లక్ష్మణ్, మల్లేష్, ఆరేపల్లి సురేష్, సది, గుమస్తాల సంపత్, అనిల్, అజయ్, వెంకటేష్, సత్యం, రమేష్, ప్రశాంత్, రాజ్ కుమార్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య కు ఘన నివాళి

**తెలంగాణ వీణ ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13**

వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ భువనగిరి చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ,మా బాబాయి డాక్టర్ దరిపల్లి రామయ్య ను అందరూ వనజీవి రామయ్య గా పిలుస్తూ ఉంటారు. మొక్కలు నాటడానికి చెట్ల సంరక్షణకు తన జీవితాన్ని దారబోసిన అసాధారణ ప్రకృతి ప్రేమికుడు,పచ్చని వనాల కోసం ఆరు దశాబ్దాల పాటు పరితపించిన మహనీయుడు తన ఇంటి పేరుని వనజీవిగా మార్చుకున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ దరిపల్లి రామయ్య అని అన్నారు.దరిపల్లి అనంత రాములు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ,మా కుమ్మరి ముద్దుబిడ్డ,మట్టిలో మాణిక్యం పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య నాకు ఊహ తెలిసిన అప్పటినుంచి మొక్కలు నాటాలి,మొక్కలు పెంచాలి,మొక్కలను సంరక్షించాలని, రామయ్య ఎండాకాలం సమయంలో వృక్షాల నుంచి కిందపడిన విత్తనాలు సేకరించి వాటిని భద్రపరచి తొలకరి చినుకులు పడ్డప్పుడు కొండలు,గుట్టలు,లోయలు, నీటి సౌకర్యం ఉండే దగ్గర, సాగర్ కెనాల్ పక్కన విత్తనాలను వెదజల్లి పరితపించేవాడు.నిజమైన భూమి పుత్రుడు అని పర్యావరణ పరిరక్షణలో ఆయనది నిస్వార్థ సేవ అని, వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగంగా చేసుకుని కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం, ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు.

మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ,శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు కోటి మొక్కలు నాటిన వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య కృషి స్ఫూర్తిదాయకమైంది.నేటి తరానికి ఆయన ఆదర్శప్రాయులు అని ప్రకృతి పర్యావరణం లేనిది మానవ మనుగడ లేదదే సిద్ధాంతాన్ని వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య బలంగా నమ్మారు.ఒక వ్యక్తిగా మొక్కలు నాటడం ప్రారంభించి మొత్తంగా సమాజాన్ని ప్రభావితం చేశారు. తదనంతరం వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య పార్థివ దేహానికి ఖమ్మం జిల్లా పల్లెగూడెం రెడ్డిపల్లి పల్లె ప్రకృతి వనం వైకుంఠ దామం నందు అంతిమ వీడ్కోలు చేసి నివాళులు అర్పించి సంతాపం తెలియజేశారు.వారి భార్యా పిల్లలకు మనోధైర్యాన్ని నింపి ఎప్పుడూ



మీకు తోడుగా ఉంటామని అన్నారు. ఆయనకు గుర్తుగా అతని సమాధి వద్ద ఒక మొక్కను నాటారు.వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య,ఈ లోకం విడిచి వెళ్లిన గాని అతని ఆత్మ ప్రతి మొక్కలోను ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెయిన్ బో సంస్థ,హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లెల మాధవరావు మాట్లాడుతూ, వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య ఎండాకాలంలో విత్తనాలు సేకరించి వానాకాలం తొలకరి నందు విత్తనాలు నాటుతూ వృక్ష సంపదలను పెంచారని అన్నారు.రిటైర్డ్ సింగరేణి ఎంప్లాయ్,ఖమ్మం జిల్లా కుమ్మరి సంఘం నాయకులు మల్లెల లక్ష్మీపతి, వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య శిష్యులు వృక్ష ప్రేమికులు,స్వచ్ఛ ప్లాంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సురేష్ గుప్తా తోపాటు వరంగల్ జిల్లా నుండి దేశం కోసం ప్రకాశ్, నిజామాబాద్ నుండి గ్రీన్ జనార్ధన్,నల్గొండ సిరిసిల్ల జిల్లా నుండి ప్రకృతి ప్రకాశ్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి రాజశేఖర్ పాల్గొన్నారు.

# బాల్య మిత్రుల స్నేహం కల్మషం లేనిది!

**- కలకాలం కలిసి ఉండేది స్నేహితులే**

**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఏప్రిల్-13తెలంగాణ వీణ**

సుల్తానాబాద్ మండలంలోని నరసయ్యపల్లి ఫంక్షన్ హాల్ లో ఆదివారం పంతొమ్మిది వందల ఎనభై పంతొమ్మిది వందల ఎనభై ఒకటి ఎస్ ఎస్ సి బ్యాచ్ సుల్తానాబాద్ జూనియర్ కాలేజ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతకుంట విజయరమణ రావు హాజరై ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ, ఎలాంటి కల్మషం సువార్తలు లేనిది బాల్య స్నేహితుల దేనిని అన్నారు. దైనందిన జీవితంలో స్నేహితులు కలుస్తుంటారు. వెళుతుంటారు కానీ కలకాలం నిలిచేది బాల్య స్నేహమేనని చెప్పారు. బాల్య మిత్రుల మధుర జ్ఞాపకాలను గుర్తుకు తెస్తూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఎంతో ముదా వాహమని ఎమ్మెల్యే కొనియాడారు. అనంతరం గురువులను సన్మానించడం మన సంస్కృతిలో ఒక భాగమన్నారు. తమకు విద్యా బుద్ధులు చెప్పిన గురువులను సత్కరించడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వాహకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కొల్లూరి అశోక్, నగునూరి అశోక్, కొలిపాక రవీందర్, బూడిద స్వామి తదితరులు పాల్గొన్నారు..



# మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభను జయప్రదం చేయండి: కటికం నర్సింగ్ రావు

# అంతరాలు లేని విద్యను అందించడమే యుటిఎఫ్ లక్ష్యం

**యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా కోశాధికారి నాగమల్లయ్య.**

**తొర్రూరు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం.**

**తొర్రూరు ఏప్రిల్ 13 (తెలంగాణ వీణ)**

అంతరాలు లేని విద్యను అందించడమే యుటిఎఫ్ లక్ష్యంమని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా కోశాధికారి నాగమల్లయ్య లు అన్నారు. ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ నాయకురాలు కొండ బత్తుల రాధాదేవి యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మురళి కృష్ణ, నాగమల్లయ్యలు సంయుక్తంగా మాట్లాడుతూ అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ లక్ష్యాలతో హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా ప్రాంతాలు యాజమాన్యాలు క్యాడర్లు మతాలు కులాలు అతీతంగా ఉపాధ్యాయులందరికీ ఒకే సంఘం ఉండాలనే చారిత్రక నేపథ్యంలో ఆవిర్భవించి మహనీయుల త్యాగాల వారసత్వంలో ప్రభుత్వ విద్య అభివృద్ధి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పోరాటాలు నిర్వహించి ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించిందన్నారు. సమాజంలో అంతరాలు లేని విద్యను అందించడం కోసం కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చైతన్య కార్యదర్శులు రాయలు ,వనజ, సుల్తానా బేగం, మౌనిక, మమత, స్రవంతి, పల్లవి, యమునా, వెంకటేశ్వర్లు, వంశీ, రజనీకాంత్, రంజిత్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



**మానవ మేథస్సుకు పదును పెట్టాలి**

**విద్యార్థులకు చదువే ఆయుధం**

**సెమినార్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో తెలంగాణ వీణ**

హక్కుల సాధనతో పాటు దేశ పౌరులుగా బాధ్యతను కూడా నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా శాతవాహన యూనివర్సిటీలో సమగ్రాభివృద్ధికి సంక్షేమ పథకాలు అనే అంశం పై వర్క్ షాప్ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. అందుకు చదువు అననే ఆయుధాన్ని స్వీకరించాలని తెలిపారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయులంతా ఉన్నత విద్య అభ్యసించిన వారేనని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి హక్కులు గుర్తుంటాయని, ఆ హక్కుల సాధనకు పోరాడుతారని తెలిపారు. అదేవిధంగా దేశ పౌరుడుగా ప్రతి ఒక్కరూ తన బాధ్యతను కూడా నెరవేర్చాలని సూచించారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబాపూలే



ఉన్నత చదువులు అభ్యసించి దేశ అభివృద్ధికి పునాదులు వేశారని తెలిపారు. దేశంలో నాటుకు పోయిన తరతరాల మూఢాచారాలను తొలగించారని అన్నారు. యువత వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. టెక్నాలజీని వినియోగించుకుంటూనే మానవమేధస్సుకు పదును పెట్టాలని సూచించారు. సమాజ సేవలో నేటి యువత తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు. నిత్యం పుస్తక పఠనం చేస్తూనే, వివిధ రంగాలలో నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు.

శాతవాహన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులంతా మహనీయుల చరిత్రను తప్పక తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు మార్గాలను భవిష్యత్తు తరాలు అనుసరిస్తాయని విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు. విశ్వవిద్యాలయంలో మహనీయుల




జయంతిని ఒక ఉద్యమంలా చేస్తున్నామని, ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు గత చరిత్ర తెలుస్తుందని అన్నారు. మహనీయులు అందించిన ఫలాలను సద్వినియోగం చేసుకొని విద్యా ఉపాధి రంగాల్లో మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు.

గంగాధర ఎంపీడీవో దాముని రాము మాట్లాడుతూ దేశంలోని అసమానతలను,రుగ్మతలను రూపుమాపేందుకు, భావి భారత నిర్మాణానికి ప్రణాళికలు రచించిన సమతామూర్తులని ఎప్పటికీ మరువరాదని అన్నారు. మహిళ సాధికారతే దేశ అభివృద్ధిగా చెప్పిన మహనీయుల బాటలో నడవాలని సూచించారు. ఎస్ ఆర్ ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రగతి మార్గానికి దోహదపడే పథకాలు చాలా ఉన్నాయని వాటిని అమలు చేయడమే మహనీయులకు మనమిచ్చే గౌరవమని అన్నారు.

ఈ సందర్భంగా జాతీయ స్థాయి సెమినార్ కు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సెమినార్ లో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్ జాస్తి, ఓ.ఎస్.డి డా. హరికాంత్, కన్వీనర్ డా.మనోహర్, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, మైనారిటీ సెల్ సంచాలకులు డా.ఉమేరా తస్లీమ్, బీసీ సెల్ సంచాలకులు డాక్టర్ సరసిజా, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సూరేపల్లి సుజాత, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. జయంతి, పరీక్షల నియంత్రణ అధికారి అబ్రరూల్ బకి, ఆచార్య వరప్రసాద్, డా. రంగప్రసాద్, డా. శ్రీవాణి, డా. మునావర్, అధ్యాపకులు డా. జోసఫ్ డా. తిరుపతి, డా. విజయకుమార్, డా. రవికుమార్, డా. రాజు, డా. యశ్వంతరావు, డా. ప్రసాద్, హరికృష్ణ, నరసింహ చారి పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ చైర్మన్ కొట్నాక తిరుపతి**

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 13: (తెలంగాణ వీణ):**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ చైర్మన్ కొట్టాక తిరుపతి అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ చైర్మన్ కోట్నాక తిరుపతి మాట్లాడుతూ....... రైతులకు ఎలాంటి కష్టం నష్టం వాటిల్లకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆశయమన్నారు. రైతు భరోసాతో రైతులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి వారి భవిష్యత్తును బంగారంగా మార్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుమలత, మాజీ సర్పంచ్ రాజలింగయ్య రాందేని వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు చిన్న వెంకటేష్, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న తరహా పారిశ్రామికవేత్తలు అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్పల్లి,ఏప్రిల్ 13, తెలంగాణ వీణ ప్రతినిధి**

కూకట్పల్లి ప్రశాంత్ నగర్ లోని రాజస్థాన్ కి చెందిన చిన్న తరహా పారిశ్రామికవేత్తలు ప్రభుత్వం అత్యధికంగా అన్నిటికీ టాక్సు విపరీతంగా పెంచిందని ముఖ్యంగా మున్సిపల్ టాక్స్ మూడు రెట్లు అధికంగా పెంచారని ఏమన్నా అడుగుతుంటే లంచాలు డిమాండ్ చేస్తున్నారని దీంతో వ్యాపారాలు నిర్వహించుకోవడం చాలా కష్టతరమవుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని కలిసి తెలిపారు.ఈ సందర్భంగా వారికి అండగా ఉండేందుకు కూకట్పల్లి ప్రశాంత్ నగర్ ఇండస్ట్రియల్ ప్రాంతం లోని వారి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మీరు ధైర్యంగా ఉండాలని ఇక్కడున్న వారంతా తెలంగాణ ప్రాంతానికి చెందిన వారేనని మీ సమస్యలపై కచ్చితంగా పోరాడి మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అన్ని విభాగాల అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, చిన్న తరహా పరిశ్రమ పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.



# సిఎస్ఐ చర్చిలో ఘనంగా మట్టల పండుగ

**తెలంగాణ వీణ / భద్రాచలం**

స్థానిక సీఎస్ఐ చర్చిలో మట్టల పండుగను ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా ఉదయం నుంచే సంఘస్తులు రావడంతో చర్చి పరిసర ప్రాంతాలు ఈత మట్టలతో ప్రత్యేకంగా ఆకర్షణంగా కనిపించాయి భక్తులు ఈత మట్టలతో భక్తి గీతాలు ఆలపిస్తూ చర్చి చుట్టూ తిరిగారు అనంతరం చర్చిలో జరిగే ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు ఏసుప్రభు జెరుసలెం పట్టణంలో ప్రధమంగా ప్రవేశించినప్పుడు అక్కడి ప్రజలు ఏసుప్రభువును గాడిదపై తీసుకొని వస్తూ పెద్ద ఎత్తున వివిధ రకాల ఈత మట్టలతో ఘన స్వాగతం పలుకుతారు దీనినే క్రైస్తవులు మట్టల పండుగగా ఆచరిస్తారు ఈ సందర్భంగా కేటీ విజయ్ కుమార్ పాస్టర్ సంఘస్తులును ఉద్దేశించి దైవ సందేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ గడిదేసి సాల్మన్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
సోమవారం 14 ఏప్రిల్ 2025



# సినిమా






## నెట్టింట కళ్యాణ్ రామ్ అర్జున్ సన్నాఫ్ వైజయంతి ఫీవర్..

### టాప్ 1 ప్లేస్‌లో ట్రెండింగ్

టాలీవుడ్ యాక్టర్ నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న తాజా ప్రాజెక్ట్ అర్జున్ సన్నాఫ్ వైజయంతి. మాస్ యాక్షన్ డ్రామాగా వస్తోన్న ఈ చిత్రాన్ని ప్రదీప్ చిలుకూరి డైరెక్ట్ చేస్తుండగా.. ఈ సయీ మంజ్రేకర్ హీరోయిన్‌గా నటిస్తోంది. లేడీ సూపర్ స్టార్ విజయశాంతి కీలక పాత్రలో నటిస్తోంది. కాగా ఈ మూవీ ట్రైలర్‌ను విడుదల చేయగా మంచి స్పందన రాబట్టుకుంటోంది.ట్రైలర్ నెట్టింట నంబర్ 1 స్థానంలో ట్రెండింగ్ అవుతోంది. తాజా అప్‌డేట్ సినిమాపై హైప్‌ను మరింత పెంచేస్తోంది. కర్తవ్యం సినిమాలో వైజయంతిగా సిల్వర్ స్క్రీన్‌ను షేక్ చేసిన విజయశాంతి మరోసారి ఈ చిత్రంలో మెరువబోతున్నట్టు విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. తల్లీకొడుకులుగా కళ్యాణ్ రామ్, విజయశాంతి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలువబోతున్నాయని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి.ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్ సోహైల్ ఖాన్ విలన్‌గా నటిస్తుండగా.. శ్రీకాంత్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి సంయుక్తంగా ఈ మూవీని తెరకెక్కిస్తోంది. బీ అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## ఈ బ్యూటీ ఇలా మారిందేంటి..

### నెటిజన్స్ ట్రోల్స్‌పై స్పందించిన నటి

ఇటీవలి కాలంలో ముద్దుగుమ్మలు అందంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో సర్జరీలు కూడా చేయించుకుంటుండడం మనం చూస్తూనే ఉన్నాం. కొందరికి సర్జరీ కలిసొచ్చిన మరి కొందరికి వికటించి ఫేస్ షేప్ మారిపోతూ ఉంటుంది. తాజాగా బాలీవుడ్ నటి మౌనీ రాయ్ మరింత అందంగా కనిపించేందుకు ముఖానికి సర్జరీ చేయించుకున్నట్టు బీ టౌన్‌లో తెగ ప్రచారం నడుస్తుంది. అయితే ఇటీవల ఫేస్ సర్జరీలు చేయించుకున్న నటీమణులపై ట్రోలింగ్ జరుగుతుండడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలోనే మౌనీ రాయ్‌ను లక్ష్యంగా చేసుకుని ట్రోల్స్ చేస్తున్నారు.మౌనీ రాయ్ తదుపరి చిత్రం "ది భూత్నీ" సినిమా ఈవెంట్‌లో పాల్గొన్నప్పటి నుండి ఆమెపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందం కోసం ఈమె సర్జరీ చేయిచుకుందని, ముఖ కవళికలు కూడా పూర్తిగా మారిపోయాయని కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే నెట్టింట తనపై సాగుతున్న ప్రచారంపై మౌనీ రాయ్ స్పందించారు. నాపై కామెంట్స్ చేసేవాళ్లు నాకు కనిపించరు. కాబట్టి వాళ్ల మాటలకు నేను బాధపడాల్సిన అవసరం ఏ మాత్రం లేదు. వారి మాటలని నేను పెద్దగా పట్టించుకోను కూడా. వేరే వాళ్లని ట్రోల్స్ చేస్తూ ఆనందం పొందాలని అనుకున్నవాళ్లని మనం ఏం చేయలేము. ఎవరికి నచ్చినట్టు వారిని జీవించనివ్వండి అంటూ వేదాంత ధోరణితో మాట్లాడింది మౌనీరాయ్.ఇక సీరియల్ నటిగా కెరీర్ ప్రారంభించిన మౌనీ రాయ్"నాగిని" సీరియల్‌తో అన్ని భాషల్లో అభిమానులను సొంతం చేసుకున్నారు. అక్షయ్ కుమార్ నటించిన "గోల్డ్" చిత్రంతో వెండితెరకు పరిచయమై ఈ చిత్రంతో ఎంతగానో అలరించింది.ఇక బ్రహ్మాస్త్ర చిత్రంలో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించి మెప్పించింది. ఈ చిత్రంలో మౌనీ రాయ్ నటనకి మంచి మార్కులు కూడా పడ్డాయి. ప్రస్తుతం ఈ అమ్మడు "ది భూత్నీ"లో నటిస్తున్నారు. సంజయ్ దత్ ప్రధాన పాత్రలో నటించిన ఈ హారర్ మూవీ ఏప్రిల్ 18న విడుదలకానుంది. ఈ సినిమాపై మౌనీ రాయ్ ఎన్నో అంచనాలు పెట్టుకుంది.



## నాని అభిమానులు గెట్ రెడీ..

### హిట్ 3 ట్రైలర్ లాంచ్ వెన్యూ, టైం ఫిక్స్

శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన హిట్ ఫ్రాంఛైజీలో వస్తోంది హిట్ 3 .. టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని హీరోగా నటిస్తోన్న ఈ మూవీ నుంచి తాజాగా మేకర్స్ ట్రైలర్ లాంఛ్ అప్‌డేట్ అందించారు.టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి హిట్ ఫ్రాంఛైజీ హిట్ 3. శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన హిట్ ఫ్రాంఛైజీలో వస్తోంది. తాజాగా మేకర్స్ ట్రైలర్ లాంఛ్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ట్రైలర్‌ను వైజాగ్‌లో లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు.రేపు (ఏప్రిల్ 14న) సంగం థియేటర్‌లో ఉదయం 10: 30 గంటలకు ట్రైలర్‌ను లాంచ్ చేయనున్నారు. ఈవెంట్‌కు హాజరు కాలేని వారి కోసం ట్రైలర్‌ను 11:07 గంటలకు ఆన్‌లైన్‌లో కూడా విడుదల చేయనున్నారు. ఇప్పటివరకు విడుదల చేసిన రషెస్ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. ట్రైలర్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి. హిట్ 3 కోసం అర్జున్ సర్కార్ డ్యూటీలో చేరిపోయాడు.. అంటూ మేకర్స్ ఇప్పటికే నాని పాత్రపై స్నీక్ పీక్ అందిస్తూ షేర్ చేసిన గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తోంది.3 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలోకి సందడి చేయనుంది. నాని హోం బ్యానర్ వాల్‌పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి త్రిపురనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే హిట్ ఆఫీసర్ అర్జున్ సర్కార్‌గా నాని సిగార్ తాగుతూ, రక్తపు చేతులతో కారు నడుపుతూ, మరోవైపు గొడ్డలితో స్టైలిష్‌గా కనిపిస్తూ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాడు. ఈ మూవీకి మిక్కీ జె మేయర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.






## ప్రభాస్ అభిమానులకి పూనకాలు తెప్పించే న్యూస్..

### బ్లాస్టింగ్ అప్‌డేట్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉన్నాడు. ప్రభాస్ నటిస్తున్న స్పిరిట్ సినిమా కోసం అయితే ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాని యానిమల్, అర్జున్ రెడ్డి చిత్రాలకి దర్శకత్వం వహించిన సందీప్ రెడ్డి తెరకెక్కించనున్నాడు. స్క్రిప్ట్ దశలో ఉన్న ఈ సినిమా అప్డేట్ గురించి చాలాకాలంగా ప్రభాస్ అభిమానులు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు. ఇదే సమయంలో సినిమా గురించి రోజుకో ఇంట్రెస్టింగ్ వార్త నెట్టింట హల్చల్ చేస్తుంది. ఫిల్మ్ నగర్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ మూవీ షూటింగ్ అక్టోబర్ నెలలో స్టార్ట్ కాబోతోందని, ఇందులో ప్రభాస్ ఎలాంటి డూప్స్ లేకుండా స్టంట్స్ చేస్తాడని సమాచారం.ప్రస్తుతం 'స్పిరిట్' సినిమా కోసం నటీనటుల సెలక్షన్ జరుగుతున్నట్టుగా తెలుస్తుంది.ఇది పూర్తి కాగానే, సందీప్ రెడ్డి వంగా అక్టోబర్ నెలలో 'స్పిరిట్' సినిమాను ప్రారంభించాలని చూస్తున్నట్లు తెలుస్తుంది. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ మూవీ రూపొందనుందని అంటున్నారు. ఈ సినిమా స్క్రిప్ట్ రాయడానికి ఊహించిన దానికంటే ఎక్కువ సమయం పట్టడంతో షూటింగ్ ఆలస్యం అయింది. 'స్పిరిట్' సాధారణ పోలీసు థ్రిల్లర్ కాదు, ఈ మూవీతో వంగా కాప్ డ్రామాలలోనే సరికొత్త ట్రెండ్ సెట్ చేయనున్నాడని సమాచారం.'స్పిరిట్' సినిమా షూటింగ్ షురూ చేసే ముందు ప్రభాస్ తన ప్రస్తుత ప్రాజెక్టులు 'ది రాజా సాబ్', 'ఫౌజీ'లను పూర్తి చేయనున్నారట. ఆ తర్వాతే రెబల్ స్టార్ స్పిరిట్ చిత్రంపై ఎక్కువగా ఫోకస్ పెట్టనున్నారట. ఈ మూవీ కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్టు తెలుస్తుంది. ఈ సినిమా కోసం ప్రభాస్ తన బాడీ ట్రాన్స్‌ఫర్‌మేషన్ కూడా చేసుకోనున్నారని సమాచారం. అయితే ప్రభాస్ గత సినిమాలలో డూప్స్ ఎక్కువగా స్టంట్స్ చేసేవారట. కాని 'స్పిరిట్'లోని చాలా స్టంట్స్‌ను ప్రభాస్ చేత చేయించాలనేది దర్శకుడి ఆలోచన అని తెలుస్తుంది.. ప్రభాస్‌ని మోస్ట్ వయోలెంట్ రోల్‌లో చూడాలనుకునే ఫ్యాన్స్‌కి ఈ సినిమమాతో ఆకలి తీరడం ఖాయం అంటున్నారు.

## అవి వదులుకోవడంతో కోట్లలో నష్టపోయిన సమంత.-.ఎందుకిలా జరిగింది..!

మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్న సమంత జీవితం ఒక్కసారిగా తలకిందులైంది. నాగ చైతన్య నుండి విడాకులు తీసుకోవడం, ఆ తర్వాత మయోసైటిస్ బారిన పడడం, సినిమాలకి దూరం కావడం జరిగింది. మయోసైటిస్ తర్వాత సమంత జీవితం కుదుపులకి లోనైంది. సినిమాలు కాస్త తగ్గించిన సమంత సోషల్ మీడియాలో సందడి చేయడం, పలు ఇంటర్వ్యూలలో ఆసక్తికర విషయాలు తెలియజేడంతో హాట్ టాపిక్‌గా మారుతూ ఉంటుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సమంత మాట్లాడుతూ.. తాను 20 ఏళ్ల వయసులో ఇండస్ట్రీలో అడుగుపెట్టినట్లుగా చెప్పుకొచ్చింది. అప్పట్లో సక్సెస్ అంటే.. ఎన్ని ప్రాజెక్ట్‌లు చేశాం. ఎన్ని యాడ్స్ చేస్తున్నాం. ఎన్ని పెద్ద బ్రాండ్స్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నామనే దానిపైనే ఉండేదన్నారు.అప్పట్లో పలు మల్టీ నేషనల్ బ్రాండ్స్‌కి కూడా అంబాసిడర్‌గా చెప్పిన సమంత.. ఉత్పత్తులను ప్రమోట్ చేసే సమయంలో ఎంతో బాధ్యతగా ఉండాలని తెలుసుకున్నానని చెప్పుకొచ్చింది.ఏడాదిలో 15 బ్రాండ్స్ వదులుకున్నానని , ఇప్పటికీ నాకు ఎన్నో ఆఫర్స్ వస్తుంటాయని, కాకపోతే అన్ని ఆఫర్లను నేను అంగీకరించనని సమంత కామెంట్లు చేశారు. వైద్యుల సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాతే తాను కొత్త బ్రాండ్స్‌కి ఓకే చెబుతానని అంటుంది. మయోసైటిస్ అనే ఆటోఇమ్యూన్ వ్యాధితో బాధపడుతూనే అప్పట్లో షూటింగ్స్ చేశానని పేర్కొంది సమంత. అది ఓ తీవ్రమైన అనుభవం.. కానీ ఇప్పుడు బలంగా ఉన్నానని చెప్పుకొచ్చారు.సమంత 'సిటడెల్: హనీ బన్నీ' తర్వాత 'రక్త్ బ్రహ్మాండ్' అనే యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. ఈ సినిమాకు రాహి అనిల్ బార్వే దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటించనున్నట్లు వెల్లడించారు. ఇక సమంత నిర్మాతగా వ్యవహరించిన 'శుభం' సినిమా త్వరలోనే విడుదల కానుంది. ఇటీవల ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకోసం ఎక్కువ సమయం కేటాయిస్తుంది సమంత. సెల్ఫ్ లవ్, మహిళా సాధికారత, వ్యక్తిగత సంరక్షణ వంటి విషయాల్లో స్పష్టమైన అభిప్రాయాలతో తన అభిరుచులకు అనుగుణంగా జీవిస్తూ ఇన్‌స్టాలో పలు సందేశాలు అందిస్తూ వస్తుంది సామ్.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written